
# విద్యార్థి వెలుగు

Volume VII - Issue VII - July 2024

## సేవ చేయడానికి పిలువబడ్డాం

ఆధిక్యతే కాదు బాధ్యత కూడా ...



సంపాదకీయం

# ప్రభువు అడుగుజాడల్లో సేవ చేద్దాం

యేసు ప్రభువు అడుగుజాడల్లో ఇతరులకు సేవ చేయడం కేవలం ఒక సలహానో లేక మంచి పనో కాదు. అది యేసుక్రీస్తు బోధనలను ప్రతిబింబించే పిలుపు. ఆయన అవసరంలో ఉన్నవారిపై వివక్ష చూపలేదు లేదా తీర్పు చెప్పలేదు కానీ, నిస్వార్థంగా వారికి సేవ చేశాడు. ఆయనే మనకు మాదిరి. ఆయన ఈ లోకంలో జీవించిన జీవితం, ఆయన బోధలు స్పష్టంగా ఆయన త్యాగపూరిత జీవితాన్ని, సేవాగుణాన్ని తెలియజేస్తాయి.

"ఆలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించు కొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను" (మత్తయి 20:28).

ఆయన తగ్గింపు జీవితం, సేవ చేసే దృక్పథం ప్రభువు మనకు నేర్పే పాఠాలు. మనం కూడా యేసయ్య వలె సేవ చేసే స్వభావం పెంపొందించుకోవాలి.

"కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని." (యోహాను 13:14-15).

యేసుప్రభు వారి జీవితం కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాలేదు. ఆయన మాటలు ఆయన జీవితంలో స్పష్టంగా కనిపిస్తాయి. క్రైస్తవ జీవితం కేవలం ప్రసంగాలకు మాత్రమే పరిమితమయ్యి నిజజీవితంలో మనం అలాగు చేయలేకపోతే విద్యార్థులను, తోటివారిని మనం ఏమాత్రం ప్రభావితం చేయలేం. ఈ దేశాన్ని, ప్రపంచాన్ని ప్రభావితం చేసిన వ్యక్తులందరూ వారి మాటలకు చేతలకు పొంతన కలిగినవారే.

మనం దేవుని ఎదుట నిలబడుటకు శక్తి గలవారమగునట్లు మంచి సాక్ష్యం, ప్రార్థనా జీవితం కలిగి యుంటే ఇతరులకు బలమైన సేవ చేయగలం. ప్రభువుని మన జీవితాల్లో ఆదర్శంగా ఉంచుకోవాలి.

"క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను" (ఫిలిప్పీ 2:5-7).

ఈ లోకంలో ఆయన కేవలం సేవ చేయడం, బోధించడం మాత్రమే కాదు, ఇంకా ఉన్నతమైన త్యాగం చేశాడు. ఆయన మన కోసం తన ప్రాణాన్నే బలిగా అర్పించాడు.

"...అనగా సిలువమరణము పొందు నంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:8).

ఆయన మనలను రక్షించుటకు తన ప్రాణమును అర్పించెను గనుక ఆయన స్ఫూర్తితో మనం జీవించాలి. అనుదినం ఆయన కోసం బ్రతుకుతూ తోటివారికి సేవ చేయాలి. ఈ జీవితం ద్వారా మన ప్రభువును రక్షకున్ని మహిమపరచాలి.

"మీరును ఈలాగు ప్రయాసపడి బలహీనులను సంరక్షింపవలెననియు పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసుకొనవలెననియు అన్ని విషయములలో మీకు మాదిరి చూపితినని చెప్పెను" (అపొ.కార్య 20:35).

"దేవుని నానావిధమైన కృప విషయమై మంచి గృహ నిర్వాహకులైయుండి, యొక్కొక్కడు కృపావరము పొందిన కొలది యొకనికొకడు ఉపచారము చేయుడి" (1 పేతురు 4:10).

అట్టి రీతిగా జీవించుటకు పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికీ సహాయము చేయును గాక! ఆమెన్!!

– దాసరి రాజేష్

# విద్యార్థి వెలుగు

Vol. VII - Issue VII - July 2024

UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH

**EDITORIAL BOARD**

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad

UESI PT TG Branch Sec.:
Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad
Mr. S. Jayaraju, Hyderabad
Mr. Raja Sekhar Addanki, Hyderabad
Mrs. L.Vinodha, Sangareddy

**CONTACT DETAILS**

The Editor, Vidyarthi Velugu
UESI Publication Trust - Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Ph: 9491595765
Email: editorvv2018@gmail.com

**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**

**Annual (Hard+Soft copy)**
Students -150/-
Graduates - 300/-

**For 3 Years (Hard+Soft copy)**
Students - 450/-
Graduates - 900/-

**Life (10 Years - Hard+Soft copy)**
Students & Graduates - 2000/-

**Overseas (10 Years - Soft copy)**
Students & Graduates - 2000/-

**Publication Trust Account**

| | |
|---|---|
| Name | - UESI PUBLICATION TRUST |
| Bank | - Canara Bank |
| A/C No | - **0624101037187** |
| Branch | - East Maredpally, Secunderabad |
| IFSC code | - CNRB0000624 |

Kindly inform the office after depositing amount. Ph. **8985482388**

**Please furnish the following details**
Address, Pincode, Phone Number, Mail Id, Payment Transaction Details

**THEMES:**

| | |
|---|---|
| August | - Working Together |
| September | - Balance |
| October | - Needs and Wants |
| November | - Maturity |
| December | - Jesus Birth: A Divine Event |

Please send your writeups on or before **10th of every month** to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విషయ సూచిక

| | |
|---|---|
| సేవ చేయడంలో నీ కర్తవ్యం... | 4 |
| అసాధారణ సేవ | 8 |
| దేవుని సిద్ధాంతం | 10 |
| ప్రజలు యేసును నమ్మెముందు.... | 12 |
| ఉన్రుఫుల జీవిత చరిత్ర | 15 |
| తిరుగుబాటు నుండి విముక్తి | 19 |
| ఐ యామ్ కాల్డ్ టు సర్వ్ | 22 |
| లెక్చరర్‌గా నా ప్రయాణం | 23 |
| Faith or Fear? | 25 |
| Journey of Faith and Mission | 26 |
| Narayanpet | 29 |

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి.సాయి కుమార్ (79933 97630) ను సంప్రదించగలరు.

2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

**ప్రతి నెల ప్రార్థనాంశాలు 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాల ను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.**

**- విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్**

కాల్డ్ టు సర్వ్



# సేవ చేయడంలో నీ కర్తవ్యం...

అది తమిళనాడులో ఓ గ్రామం. ఆ గ్రామస్థుడైన రాజు చాలా మంచి విద్యార్థి. పాఠశాలలో చదువు తున్నప్పుడే ఒక ప్రార్థనా సమావేశంలో యేసుక్రీస్తుని ప్రభువుగా అంగీకరించి తన సొంత రక్షకునిగా స్వీకరించాడు. పాఠశాల విద్యను ముగించుకొని ఒక క్రైస్తవ విద్యార్థిగా కళాశాలలో అడుగుపెట్టాడు. యేసుక్రీస్తు ప్రభువు పట్ల ఆయనకున్న ప్రేమ, ఇతర విద్యార్థులను రక్షణలోకి నడిపించాలనే భారం ప్రభువు పనిలో తృష్ణతో పాల్గొనేలా చేసేవి. తోటి విద్యార్థుల నుండి వ్యతిరేకత విమర్శలు ఎదుర్కొన్నాడు. కొందరి చేత హేళన చేయబడ్డాడు కానీ భయపడక ఇతర విశ్వాస విద్యార్థులతో కలసి హాస్టల్ బయట ప్రార్థించేవాడు. క్రైస్తవ ప్రాథమిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేసే వారిని వ్యతిరేకించాడు. విశ్వాస విషయంలో రాజీ పడుతున్నప్పుడు కొందరు సంఘ నాయకులను ప్రశ్నించాడు. విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదలకు ఒక పత్రిక అవసరమని గుర్తించి అలా చేయగల ఇతరులను ప్రోత్సహించి 'స్టూడెంట్ బిలీవర్స్ ఫెలోషిప్' అనే పత్రికను తీసుకురావడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించాడు.

తరువాత కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో చేరుటకు మద్రాస్ వచ్చాడు. అక్కడ ప్రొఫెసర్. ఇనాక్ గారు పరిచయమయ్యారు. ఈయన విద్యార్థుల కొరకు ప్రార్థిస్తూ, సువార్త అందిస్తూ సలహాలు ఇస్తూ ఉండేవారు. వీరి గృహంలో ప్రతి శుక్రవారం ప్రార్థన సమావేశాలు జరుగుతుండేవి. ప్రొఫెసర్ గారు ఈ ప్రార్థనా సమావేశానికి రాజును కూడా ఆహ్వానించాడు. రాజు ప్రతి శుక్రవారం ప్రొఫెసర్ గారి ఇంట్లో జరిగే ప్రార్థన సమావేశానికి హాజరవుతూ ఆత్మీయంగా బలపడ్డాడు మరియు ఆత్మల పట్ల భారం పెరుగుతూ వచ్చింది. కోయంబత్తూర్‌లోని విద్యార్థులకు సువార్త చెప్పాలని దేవుడు తన హృదయంలో ఉంచిన భారాన్ని బట్టి రెండవ సంవత్సరం ఇంజినీరింగ్ చదువు కోసం కోయంబత్తూర్‌లోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో చేరాడు. తన కాలేజీలో ఉన్న సీనియర్‌ని కలిసి ప్రార్థిస్తూ ఉండేవాడు రాజుకు సువార్తీకరణ పట్ల ఉన్న భారం, నాయకత్వ పటిమ మరియు సీనియర్ సహకారం ఒక ప్రార్థన గుంపును ప్రారంభించడానికి మరియు విద్యార్థులకు సువార్త అందించడానికి ఉపయోగపడింది. ఇది కోయంబత్తూర్‌లో ఒక క్రైస్తవ విద్యార్థి సాక్ష్యపు గుంపు లేవడానికి ఇలా నాంది పలికింది. ఈ గుంపే యుఇయస్ఐ ఆవిర్భావంలో ఒక మూలరాయి అయింది.

ఈ రాజే మన యుఇయస్ఐ చరిత్రలో ఉన్న హెచ్.యస్ పొన్నురాజు గారు. ఒక విద్యార్థిగా దేవుడు తనను రక్షించుకున్న ఉద్దేశం తెలుసు కొని, దాని కొరకు ఎంతో భారంతో పని చేశారు. మంచి సాక్ష్యం కలిగి దేవుని మహిమపరచారు. నేడు వీరు మనకు మాదిరి.

### కళాశాలలో మన ఉనికి

మనము లోకానికి ఉప్పు, వెలుగు వలె అని

యేసుక్రీస్తు చెప్పారు (మత్తయి 5:13-16). ఉప్పు నిస్సారమైతే ప్రయోజనం లేదని, దీపము కుంచం కింద పెట్టడానికి కాదు అందరికీ వెలిగివ్వడానికి దీపస్తంభం మీదనే ఉంచాలి అని చెప్పారు. అంటే యేసుక్రీస్తు నందు విశ్వాసముంచినవారు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, విలువలతో రాజీ పడకుండా మంచి క్రియలను చేయాలి, తద్వారా దేవునికి మహిమ తేవాలి. మనము విద్యార్థుల ముగా మన కళాశాలలో మంచి జీవనశైలి, మంచి క్రియలు, చదువులలో రాణించటం ద్వారా దేవుని నామానికి మహిమ తీసుకురావడానికి ఉన్నామని మొదట గ్రహించాలి (1 కొరింథీ 10:31). ఇది మన పట్ల దేవుని ఉద్దేశం.

రెండవదిగా మనము ఉప్పు వలె పాడైపోతున్న తోటి విద్యార్థులను నాశనానికి వెళ్ళకుండా సువార్తను అందించాలి. ఎంతోమంది విద్యార్థులు తమ జీవితంలో దేవుని ఉద్దేశాలను తెలుసుకోక, గమ్యం ఏదో తెలియక జీవితాన్ని పాడు చేసుకుని నాశనం వైపుకు వెళుతున్నారు. దేవుని ప్రేక్షిత ఆజ్ఞ మనం జ్ఞాపకం చేసుకోవాలి (సర్వలోకానికి వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించాలి, మీరు వెళ్లి సర్వజనులను శిష్యులుగా చేయండి, భూదిగంతముల వరకు సాక్షులుగా ఉండండి అనేది) దేవుని యొక్క ఆజ్ఞ మనం ఎక్కడ ఉన్నా సువార్త అందించాలి అందుకే మనల్ని దేవుడు అక్కడ ఉంచాడని గ్రహించాలి.

స్నేహితుడా, మనం కళాశాలలో ఉండడంలో దేవుని ఉద్దేశం, కేవలం మంచి మార్కులు సాధించడం, సర్టిఫికెట్స్ పొందుకోవడం, తద్వారా మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోవడమే కాదు. సర్టిఫికెట్ వెనుక ఉన్న దేవుని ఉద్దేశం, మనం ఎక్కడ ఉన్నా ఆయనకు సాక్షులుగా ఉండాలంటే సువార్తను తోటి విద్యార్థులకు అందించేవారుగా ఉండాలి అని దేవుని యొక్క ఉద్దేశం. హెచ్.యస్ పొన్ను రాజు గారు తన జీవితంలో అలాంటి ఉద్దేశం ఉందని గ్రహించి తను చదువుతున్న కళాశాలలో మంచి సాక్షిగా జీవించాడు. తన తోటి వారు ఆయనను 'చిన్న దేవుడు' (little God) అని పిలిచేవారు. క్యాంపస్‌లో ఉన్నంతవరకు ఆయన తోటి విద్యార్థులకు సువార్త అందించాలనే భారం తపన తృష్ణతో జీవించాడు మరియు కళాశాలలో ఉన్న తోటి విద్యార్థులకు సువార్తను అందిస్తూ జీవించాడు. మనం కూడా ఈ ఉద్దేశాన్ని గమనించాలి.

## కళాశాలలో మన కర్తవ్యం

తెలంగాణలో 1.1 మిలియన్లు, భారత దేశంలో 260 మిలియన్ల విద్యార్థులు ఉన్నారు. వీరికి సువార్త అందించవలసిన బాధ్యత దేవుడు మనకు ఇచ్చారు (మార్కు 5:18-20). యేసు గెరాసేనుల దేశం వచ్చి సేన దయ్యములు పట్టిన వానిని బాగుపరిచారు. యేసు ఆ ప్రాంతం వదిలి వెళ్ళుచున్నప్పుడు, సేనా దయ్యముల బారి నుండి విడిపించబడిన వాడు యేసుతో కూడా వస్తానని అభ్యర్థించాడు. యేసు వానికి సెలవియ్యక అక్కడే ఉండమని, తనను ఏ విధంగా దేవుడు కనికరపడి బాగుచేశాడు, తానే విధంగా విడుదల పొందినది ఇతరులకు తెలియజేయమని సెలవిచ్చాడు. అంటే వాడు అక్కడ సాక్షిగా ఉండాలని దేవుని ఉద్దేశం. ఆ సేనా దయ్యాలు పట్టిన వాడు వెళ్లి తన ఊరిలోనే కాదు దెకపోలి అంతట క్రీస్తు ప్రభువు వారిని గూర్చి ప్రకటించాడు. అలానే మనం కూడా మన కళాశాలలో తోటి విద్యార్థులకు యేసుక్రీస్తును గూర్చిన రక్షణ సువార్తను అందించాలని దేవుడు మనల్ని మన కళాశాలలో ఉంచారు. సువార్తను అందించే బాధ్యతనిచ్చారు. మన కళశాల మరి యు మన క్లాస్‌లో మనమే ఈ పరిచర్య చేయాలి.

క్రైస్తవ విద్యార్థిగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థి పోకడలు, ఇతర మత విశ్వాసాలు గూర్చి అవగాహన కలిగియుండాలి. దేవుడు లేడనేవారు, దేవుడు మాకు అవసరం లేదు అనేవారు ఉంటారు కాబట్టి వీరిగూర్చి తెలుసుకోవాలి. ఆధునిక పోకడలపట్ల బైబిల్ దృక్పదం కలిగియుండాలి.

ఎందుకంటే, నేడు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అనేకమైన సమస్యలను ఎదుర్కొంటు న్నారు. లైంగిక సంబంధాలు, ప్రేమ వైఫల్యం, చదువులు మధ్యలో ఆగిపోవడం, పరీక్షల్లో పరాజయం కార్పొరేట్ చదువుల ఒత్తిడి, ఒంటరి తనం, ఆరోగ్య సమస్యలు, సైబర్ నేరాలు,

సోషల్ మీడియాకి బానిసలవ్వడం, ఆర్థిక సమస్యలు వీటి నుండి తప్పించుకోవడానికి ఆత్మహత్య చేసుకోవటం, గ్రూపిజం, ర్యాగింగ్ ఇలాంటి వాటిని మనం కళాశాల ప్రాంగణాల్లో చూస్తున్నాము. కాబట్టి విద్యార్థులు పై సమస్యల నుండి విడిపించబడి రక్షణ పొందునట్లు సువార్త ప్రకటించవలసిన బాధ్యత మరియు భారము మనపై మోపబడి యున్నది. ఇది మన కర్తవ్యము (1 కొరింథీ 9:16).

విశ్వాస విద్యార్థులుగా చదువులలో మంచి సాక్ష్యాన్ని కలిగియుండాలి. కష్టపడి చదవాలి, క్రమంగా కళాశాలకు హాజరవ్వాలి, ల్యాబ్స్ ఇంటెన్షిప్ లాంటి విషయాల్లో కచ్చితంగా ఉండాలి. చదువుల్లో బాగా రాణించాలి. విద్యార్థులంగా మనం చదువుకోడానికే తలిదండ్రుల చేత కళాశాలకు పంపబడ్డామని గుర్తుంచుకోవాలి. చదువుల్లో రాణించకపోతే అది సువార్త అందించడానికి ఆటంకంగా ఉంటుంది. అందుకే చదువును మరియు సువార్త ప్రకటించడం (పరిచర్యను) అనే రెండిటిని మనం సమతుల్యం చేసుకోవాలి. కళాశాలలో ఉన్న మనము తోటి విద్యార్థులకు సువార్త ప్రకటించడం మరియు మన చదువులలో రాణించడం ద్వారా దేవుని మహిమ పరచడమనేది మన కర్తవ్యం.

## కళాశాలలో సువార్త అందించే విధానం

యేసు క్రీస్తు ఈ లోకంలో ఉన్నప్పుడు వివిధ రకాల వ్యక్తులకు వేరువేరు విధానాలలో సువార్త అందించారు. ఉదాహరణకు, నికోదేము, యవ్వనస్తుడు ధనవంతుడైన అధికారి, సమరయ స్త్రీ మొదలగువారి యెడల ఎలాంటి విధానాన్ని అనుసరించారో గమనించి మనము అనుసరించాలి. అయితే, సువార్తను ఏ విధంగా మన కళాశాలలో అందించాలో తెలుసుకుందాం. సువార్తను ఇతరులకు అందించేటప్పుడు మన జీవితం చాలా ప్రాముఖ్యమైనది. తోటి విద్యార్థులు మన జీవనశైలిని గమనిస్తూ ఉన్నారు. క్రైస్తవ విద్యార్థిగా కళాశాలలో మంచి జీవనశైలి కలిగి యుండాలి. అప్పుడు క్రీస్తును మన జీవితాల ద్వారా చూపించవచ్చు. దీనినే మనం లైఫ్ స్టైల్ ఇవాంజలిజం అని కూడా అంటాము. ఇది చాలా శక్తివంతమైన విధానము. మన డ్రెస్ కోడ్, మన మాటలు, మనం చేసే పనులు, మన క్రియలు, మనం ప్రవర్తించే తీరు క్రీస్తును అనుకరించినదిగా ఉండాలి. ఇలాంటి సత్ప్రవర్తన వలన మనము ఇతరులను క్రీస్తు వైపుకి ఆకర్షించవచ్చు. వారు ఎందుకు మీరు ఈ విధంగా జీవిస్తున్నారు అని మనల్ని అడిగినప్పుడు క్రీస్తును గురించి పరిచయం చేయడం సులభతరం అవుతుంది.

వీటిలో మరొక శక్తివంతమైన విధానం వ్యక్తిగత సువార్తీకరణ. మనం మన తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలి. మన సంభాషణలు చాలా సాధారణంగా ప్రారంభించి యేసుక్రీస్తు గురించి చెప్పవచ్చు. ఇది చాలా సులువైనది, దీనికి కొంత నేర్పు కావాలి. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి. క్లాసులో ఖాళీగా ఉన్నప్పుడు, భోజన సమయంలో, కలిసి ఆడేటప్పుడు, కలిసి నడుస్తున్నప్పుడు, వారితో కలిసి ప్రయాణిస్తున్నప్పుడు వారితో సంభాషణను ప్రారంభించి దానిని క్రీస్తును పరిచయం చేయడానికి మలుచుకోవాలి. దానికి కొంత సంయమనం పాటించాలి. వాగ్వాదాలకు వెళ్లకుండా, వివాదాస్పదమైన విషయాల గురించి చర్చించకుండా, ఎవరిని విమర్శించకుండా, సాధారణంగా, ప్రేమ పూర్వకంగానూ సువార్తను వారికి అందించాలి.

అవసరతలో ఉన్న వారికి సహాయం చేయాలి. వారికి సహాయం చేయడం ద్వారా తోటి విద్యార్థులకు మనం సువార్తను అందించవచ్చు. తోటి విద్యార్థులకు మనం చేతనైనంత సహాయం చేయాలి. చదువులలో వెనకబడిన వారికి సహాయం చేయవచ్చు, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారికి, క్రొత్తగా కాలేజీలో జాయిన్ అయిన వారికి, వారిని మనం పట్టించుకుని వారి అవసరంలో మనం సహాయం చేయడం ద్వారా వారి మనసును గెలుచుకోవచ్చు. తరువాత వారికి సువార్తను అందించవచ్చు. సువార్త వారు విన్నా వినకపోయినా అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం మన విధి.

మన తోటి విద్యార్థులు ఇష్టపడితే సౌవార్తిక కార్యక్రమాలు జరిగేటప్పుడు వాటికి వారిని ప్రేమపూర్వకంగా ఆహ్వానించి, మనతో కూడా వారిని తీసుకొని వెళ్లి, సౌలభ్యంగా సువార్త వినే అవకాశాన్ని వారికి కల్పించడం ద్వారా వారిని రక్షణలోకి నడిపించగలము. ఇబియస్, ఇవాంజలిస్టిక్ క్యాంప్, క్రిస్మస్ ప్రోగ్రాం, మొదలగు కార్యక్రమాలకు వారిని ఆహ్వానించవచ్చు. మనం సువార్త ఫార్మల్‌గాను, ఇన్ ఫార్మల్‌గాను అందిచవచ్చు.

## ముగింపు

క్రైస్తవ విద్యార్థులుగా మనం మన కళాశాలలో మంచి సాక్ష్యాన్ని కలిగి ఇతరులకు సువార్తను సరియైన విధానంలో అందించాలి. నశించే విద్యార్థుల పట్ల భారం కలిగి సువార్తను అందించే బాధ్యత మనపై ఉందని గ్రహించి పనిచేయాలి. చదువులలో రాణిస్తూ దేవుని మహిమపరచాలి. అప్పుడే మన ఉనికి కళాశాలలో సార్ధకమవుతుంది. దేవుని ఉద్దేశాలు మన పట్ల సఫలమవుతాయి.

– రాజకుమార్, స్టాఫ్, తిరుపతి

✦✦✦✦✦✦✦✦

# Exciting Opportunity!

Introducing the latest addition to the **Hope Series -** books that focus on the topics of ***addictions, peer pressure***, and ***suicide***. These insightful books provide valuable guidance for those seeking help. Secure your copy by placing an advance order now. The books will be available at our state office. Available in English and Telugu.

Don't miss out this opportunity




For more information and to place an order, please contact our office staff: Sai Kumar at 7993397630, Jeevan Kumar at 9000086297, and regional members of the Literature Department in Hyd: P. Parushuram (Paul) at 9010120547, RR-L. Sandeep Raj at 9492954247, KMM-Lalu at 9550562811, WRGL-Anupama at 9490111840, NZB-Rambabu at 8328095335, ADB-S. Praveen Kumar at 9154455932, and NLG-D. Somaiah at 9493391430.

**- V.Rajendra Prasad**
**UESI PT TG Branch Secretary (9951383091)**



**కాల్డ్ టు సర్వ్**

# అసాధారణ సేవ

ఒక వ్యక్తి ఉద్యోగంలో చేరినప్పుడు తనకంటూ కొన్ని విధులు, బాధ్యతలు ఉంటాయి మరియు క్రొత్త ఉద్యోగిని వెంటనే రియల్ టైం ప్రాజెక్ట్‌లో పెట్టడానికి ఇష్టపడరు. కొన్ని నెలలు వర్చువల్ ప్రాజెక్ట్‌లను ఇచ్చి, వాటిలో ఎలా పని చేస్తున్నారో చూసిన తరువాత రియల్ టైం ప్రాజెక్ట్‌లను ఇస్తారు. ఎప్పటికీ ట్రైనింగ్‌లో ఉంటాననుకుంటే, ఉద్యోగానికి అవసరమైన స్కిల్స్ లేవని తెలుపుతూ పింక్ స్లిప్ ఇచ్చి పంపిస్తారు.

విశ్వాసిగా, ఇతరులకు సేవ చేయడం ఒక ఆధిక్యత మాత్రమే కాకుండా బాధ్యత అని గుర్తుంచుకోవడం ముఖ్యం. కాబట్టి, కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా మనం సేవ చేయవచ్చు.

**1. పిలుపు**

మనం దేవునికి చెందినవారమైనప్పటికీ, ఏ పని లేకుండా, బాధ్యత లేకుండా జీవించాలని ఆయన మనలను రక్షించుకోలేదు. దేవుడు మనల్ని పిలుచు కోవడంలో ఒక ప్రాముఖ్యమైన ఉద్దేశం, ఆయన పని చేయడం. ఆయన పని అనేసరికి, మనమందరం ఏదో ఒక స్టాఫ్‌గా, పాస్టర్లుగా, ఇవాంజలిస్ట్‌గా, మిషనరీలుగా ఉండాలని దీని అర్థం కాదు. శరీరంలోని భాగాలకు వేర్వేరు విధులున్నట్లే, క్రీస్తులో ఉన్న మనందరికీ కూడా ఒక ప్రత్యేకమైన పని ఉంది.

**2. పనులు**

కంపెనీలో అందరూ ఒకే విధమైన పనులు చేయరు. కొంతమంది ఉద్యోగులు మార్కెటింగ్‌పై, మరికొందరు కార్యకలాపాలపై, మరికొందరు కోడింగ్‌పై దృష్టి పెడతారు. వివిధ శరీర భాగాల వలె, ప్రతి వ్యక్తి యొక్క పాత్ర ప్రత్యేకంగా ఉంటుంది.

ఉదాహరణకు, ఒక తమ్ముడిని మీటింగ్‌కి రా అని వాట్సాప్ చేయడం వేరు, తన రూమ్‌కి వెళ్లి తమ్ముడు రా అని పిలవడం వేరు. అదేవిధంగా, చెల్లి తిన్నావా 'రా' అని ఫోన్లో అడగడం కన్నా ఏదో ఒక రోజు బిర్యానీ ప్యాకెట్ తీసుకెళ్లి కలిసి తినటం వేరు. నేటి రోజుల్లో ప్రతిదీ ఎఫెక్టివ్‌గా పని చేయాలని తాపత్రయ పడుతున్నప్పుడు, మనమెందుకు ఎఫెక్టివ్‌గా పని చేయకూడదు?

కోల్‌గేట్ టూత్‌పేస్ట్‌కు సంబంధించిన అత్యంత ప్రసిద్ధ ప్రకటనలలో ఒకటి, "మీ పేస్ట్‌లో ఉప్పు ఉందా?" అనేది చాలా ఫేమస్ అయింది. అలానే మనం చేసే పనిలో ప్రేమ ఉందా? యేసుక్రీస్తు

మనం చేసే పనిని చూస్తే ఆయన సంతోషిస్తాడా? అని మనం ప్రశ్నించుకోవాలి. "శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను." (మత్తయి 5:20).

### 3. ప్రయాస

ఒక టాపర్‌ను గెలవాలంటే, వారి కంటే ఎక్కువగా కష్టపడితే మనం టాప్ పొజిషన్‌కు చేరుకోగలం. అదేవిధంగా, కంపెనీలో గుర్తింపు, అవార్డులు అందుకోవాలంటే మనం చేస్తున్న దానికంటే వినూత్నంగా, తెలివిగా పనిచేస్తే గుర్తింపబడగలం. అలాగే, మన రోజువారీ పనుల్లో కూడా శ్రద్ధ చూపాలి. అలా చేయాలంటే ప్రయాస అవసరం.

1 పేతురు 4:11లో, "ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను" అంటే దేవుడు బోధించినట్లుగా ప్రజలకు బోధించాలి. మరో మాటలో చెప్పాలంటే, మనం బైబిల్ స్టడీస్ తీసుకునేటప్పుడు, ఆ ప్రజలకి అర్థమయ్యే విధంగా శ్రద్ధగా దేవుడే బోధిస్తున్నాడన్నట్లుగా వారికి తెలియజేయాలి.

అది మాత్రమే కాదు, మనం ఏ పని చేసినా, ఎవరికైనా ఆతిథ్యం ఇచ్చినా శ్రద్ధ చూపిస్తూ ప్రయాసపడాలి.

#### ఎ. ప్రయాసలో భాగంగా వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోతాం.

స్వాతంత్రం దేవుడు ఇచ్చినదే కానీ మన తోటి సహోదరులకు అకామిడేట్ చేయడంలో మన వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోవాల్సి వస్తుంది. అప్పుడే మనం వారికి సేవ చేయగలం. మన ఇంటిని, డైనింగ్ టేబుల్‌ని, పర్సనల్ టైమ్‌ని, టాలెంట్‌ని, ట్రెజర్‌ని వెచ్చించాలి. ఇలా చేయడం కష్టమే కాని ఆ ప్రయాసే మనం వారికి చేసే సేవ.

#### బి. ప్రయాసలో భాగంగా స్వలాభం ఆశించలేము

ఇతరులకు సేవ చేసేటప్పుడు స్వలాభం ఉండ కూడదని గుర్తుంచుకోవాలి. పలు సందర్భాల్లో మన చుట్టూ ఉన్నవారికి సహాయం చేయడానికి చాలా వెచ్చిస్తాం కానీ ప్రతిఫలం మనం ఆశించినట్లు ఉండదు. కొన్నిసార్లు వ్యతిరేకంగా కూడా రావచ్చు. కానీ మన వంతు నిస్వార్థంగా పని చేయడమే. దానికంటూ ఎటువంటి ఎక్స్పెక్టేషన్స్ ఉండకూడదు.

#### సి. ప్రయాసలో భాగంగా మన స్వభావం కూడా మారాలి

ఇతరులకు సేవ చేయడానికి ప్రయాసపడుతున్నప్పుడు మన స్వభావం కూడా మారాలి. గలతీ 6:9-10 వచనాలు మేలు చేయుటయందు విసుగక ఉండాలని సెలవిస్తున్నాయి. విసుగు మనకు త్వరగా వచ్చే ఎమోషన్ కానీ, ప్రయాస మనల్ని త్వరగా విసుగు చెందకుండా సహాయం చేస్తుంది, మన వైఖరిని నిర్దేశిస్తుంది. అప్పుడు, మన స్వంత కోరికల కంటే ఇతరుల అవసరాలకు ప్రాధాన్యతనిచ్చే విధంగా మన స్వభావం, వైఖరి క్రమంగా మార్పు చెందుతాయి.

### 4. ప్రతిఫలం

చాలాసార్లు మనం ప్రతిఫలం, పనికి లెక్క కడతాం కానీ దేవుని దృష్టిలో, మనం పొందే ప్రతిఫలం కంటే మనం పనిచేసే విధానం మరియు ఇతరులకు సేవ చేసే విధానం చాలా ముఖ్యమైనది. మనం దేవుని వాక్యాన్ని అనుసరించి, నిస్వార్థంగా ఇతరులకు సేవ చేసినప్పుడు, మనం ఊహించని విధంగా మనకు ప్రతిఫలం లభిస్తుంది (యెషయా 55:10-11). దానికి సాక్షులం మనమే. మన కొరకు ఎవరో, ఎక్కడో, ఏదోక విధంగా ప్రయాసపడి ఉంటారు. మనం ప్రతిఫలం పొందాలని ఆశించడమే కాదు, ప్రతి ఫలంగా ఇతరులకు ప్రతిఫలమివ్వడానికి కూడా ప్రయత్నించాలి.

#### క్లారా బార్టన్: అమెరికన్ రెడ్ క్రాస్ స్థాపకురాలు

అమెరికన్ సివిల్ వార్ సమయంలో, క్లారా బార్టన్, "ఏంజెల్ ఆఫ్ ది బ్యాటిల్ ఫీల్డ్ (Angel of the Battlefield)" అని పిలువబడే ఆమె, యుద్ధభూమిలో గాయపడిన సైనికులకు సామాగ్రి మరియు సంరక్షణను అందించడం ప్రారంభించింది. ఫీల్డ్‌లో

ఆమె చేసిన దయగల చర్యలు చివరికి అమెరికన్ రెడ్ క్రాస్‌ను స్థాపించడానికి దారితీశాయి. 1881లో స్థాపించబడిన ఈ సంస్థ యునైటెడ్ స్టేట్స్ అంతటా అత్యవసర సహాయం, విపత్తు సాయం మరియు విద్యను అందిస్తుంది. క్లారా బార్టన్, ప్రారంభంలో చేసిన చిన్న ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి మద్దతు మరియు ఉపశమనాన్ని అందించే ఒక ప్రఖ్యాత మానవతా సంస్థ స్థాపనకు దారితీసింది.

**5. ముగింపు**

గాయపడిన సైనికులకు సహాయం చేయడానికి క్లారా బార్టన్ యొక్క అంకితభావం, అవసరమైన వారికి సహాయం చేయాలనే స్వభావం శక్తివంతమైన సంస్థను స్థాపించడానికి దారి తీసినట్లే, విశ్వాసిగా మనం ఇతరులకు సేవ చేసేటప్పుడు మన ప్రయత్నాలు ఎంత చిన్నదైనా సరే, ఇతరుల జీవితంలో నిజంగా మార్పు తీసుకురాగలవని తెలుసుకుని, అసాధారణ సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండటానికి కృషి చేద్దాం.

**– కృపా సాగర్, హైటెక్ సిటీ జోన్, హైదరాబాద్**

+++++++++

క్యూ అండ్ ఏ



# దేవుని సిద్ధాంతం (డాక్ట్రిన్ ఆఫ్ గాడ్) ప్రశ్నలు మరియు జవాబులు

**1. దేవుడు ఒక మతానికి లేక ప్రాంతానికి చెందిన వాడా?**

**జవాబు:** దేవుడు ఒక మతానికి లేదా ప్రాంతానికి చెందినవాడు కాదు. ఎందుకంటే, ఆయన స్వయంభవుడు. ఆయనే ఈ ప్రపంచాన్ని అంతటినీ సృష్టించాడు. కలిగినదేదీయు ఆయన లేకుండా కలుగలేదు. ప్రపంచంలో ఉన్న మనుషులందరినీ ఆయనే సృజించాడు. ఆయన సర్వజ్ఞాని, సర్వవ్యాపి, ఆది అంతం లేనివాడు. ఇలాంటి లక్షణాలు కలిగిన వాడు ఒక్కడే ఉంటాడు. ఆయనే దేవుడు. ఇలాంటి లక్షణాలు కలిగిన దేవుడు ఒక మతానికి, ప్రాంతానికి చెందినవాడు కాదు. మానవుడు దేవుని గురించి సరియైన అవగాహన లేకుండా, 'దేవుడు కానీ దానిని పూజిస్తూ' దేవుడు పరిమితి గలవాడని, ఒక తెగ వారికి, ప్రాంతం వారికి చెందినవాడు అనుకుంటారు. అది సరైనది కాదు.

**2. దేవుడు ఎవరు?**

**జవాబు:** దేవుడు ఈ విశ్వానికి సృష్టికర్త మరియు పాలకుడు. తన దైవిక సంకల్పం ప్రకారం ప్రతిదీ ఉనికిలోకి తీసుకువస్తాడు. ఆయన విశ్వాన్ని పరిపాలించే రాజు. ఒక రాజు తన రాజ్యాన్ని పరి

పాలించినట్లే, దేవుడు తన చిత్తానుసారంగా ఈ విశ్వమంతటిని పరిపాలిస్తున్నాడు. "దేవుడు తన మహాత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచున్నాడు" (హెబ్రీ 1:3). ఆయన అన్నింటికీ అధిపతి.

యెషయా గ్రంథంలో దేవుడు ఇలా చెప్పాడు, "నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు నా తరువాత ఏ దేవుడు నుండడు" (యెష 43:10). "నేను మొదటివాడను కడపటివాడను నేను తప్ప ఏ దేవుడును లేడు" (యెష 44:6) అని నొక్కి చెప్పాడు. ఆయన అద్వితీయుడు.

దేవుడు ఏదైనా చేయగలడని మరియు ఆయన ప్రణాళికలను ఏదీ ఆపలేదని యోబు 42:2లో, "నీవు సమస్త క్రియలను చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని" బైబిల్ చెబుతోంది. "యెహోవా ఆలోచన సదాకాలము నిలుచును ఆయన సంకల్పములు తరతరములకు ఉండును" (కీర్తన 33:11). దేవుని సార్వభౌమాధికారం సాటిలేనిది.

బైబిల్‌లోని ఈ భాగాలు, దేవుడు సృష్టికర్త, అద్వితీయుడని, సృష్టి మొత్తంపై ఆయన అసమాన మైన శక్తిని, సార్వభౌమత్వాన్ని తెలుపుతాయి.

## 3.దేవుడు చెడుని సృష్టించాడా?

**జవాబు:** ప్రారంభంలో, దేవుడు తాను చేసినది యావత్తును చూసినప్పుడు అది చాలా మంచిదిగా నుండెను (ఆది 1:31). దేవుడు తాను సృష్టించిన ప్రతిదీ అనగా దూతలను, మనుష్యులను మంచిగా, స్వతంత్రంగా ఉండేలా సృష్టించాడు. అయితే, ఆ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుని దూతలు, మనుష్యులు మంచికి బదులుగా చెడును ఎంచుకున్నారు, అందుకే ప్రపంచంలో చెడు ఉంది.

## 4. నేటి సమాజానికి దేవుడు అవసరమా?

**జవాబు:** దేవుడు కేవలం గతానికి సంబంధించిన వాడు కాదు, ఆయన వర్తమానం మరియు భవిష్యత్తులో కూడా ఉంటాడు.

1.దేవుడు భూత, వర్తమాన, భవిష్యత్తు సృష్టికర్త. ఆయనే మన ఆధ్యాత్మిక అవసరాలను తీర్చగలడు. కాబట్టి, వర్తమానంలో, భవిష్యత్తులో పుట్టబోయే వారందరూ పాపపు శిక్షను తప్పించుకోవాలంటే దేవుడు (యేసుక్రీస్తు) అవసరం.

2.నేటి ప్రపంచంలో, చాలా మంది సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా యువత, ప్రేమింపబడటానికి ఇష్టపడుతూ 100% ప్రేమ దొరకక విఫలమవుతున్నారు. దేవుడు మాత్రమే నిజమైన ప్రేమను అందించగలడు మరియు పాపాన్ని నివారించగలడు. పాపం ప్రబలినప్పటికీ, మానవుడు పాపం చేయకుండా దేవుడు మాత్రమే సరైన మార్గంలో నడిపించగలడు. అందుకే దేవుడు అందరికీ అవసరం.

## 5. మానవ జ్ఞానాన్ని ఉపయోగించి మనం దేవుని అర్థం చేసుకోగలమా?

**జవాబు:** మనిషి తన స్వంత జ్ఞానాన్ని ఉపయోగించి దేవుని పూర్తిగా అర్థం చేసుకోవడం అసాధ్యం. ఎందుకంటే, దేవుడు సర్వజ్ఞాని, సర్వశక్తిమంతుడు, అనంతుడు. అయితే, మనిషి తన అవగాహనలో పరిమితి గలవాడు.

దేవుడు మనకు రెండు విధాలుగా తనను తాను బయలుపరచుకున్నాడు: సాధారణ ప్రత్యక్షత మరియు ప్రత్యేక ప్రత్యక్షత. సాధారణ ప్రత్యక్షతలో, సృష్టిని చూడడం ద్వారా, మనిషిని తయారు చేసిన విధానం చూసినప్పుడు తెలుసుకోవచ్చు. ప్రత్యేక ప్రత్యక్షతలో, యేసుక్రీస్తు ద్వారా, వాక్యం ద్వారా ఆయనను కొంత మేరకు అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ, ఆయనను పూర్తిగా అర్థం చేసుకోలేము.

1 కొరింథీ 1:25లో "దేవుని వెఱ్ఱితనము మనుష్య జ్ఞానముకంటె జ్ఞానముగలది, దేవుని బలహీనత మనుష్యుల బలముకంటె బలమైనది" అని ఉన్నది. దేవుని బలహీనత మనుష్యుల బలము కంటే బలమైనది. ఇక్కడ దేవునికి వెఱ్ఱితనము, బలహీనత ఉన్నదని కాదు, మనిషి ఎంత పరిమితి గలవాడో తెలియ జేస్తుంది.

**– సి. రఘుపతి, స్టాఫ్, నిర్మల్**



# ప్రజలు యేసును నమ్మేముందు....
# వారు నిన్ను నమ్మవలసిన అవసరం ఉంది...!

ఈ ప్రపంచంలో చాలా గొప్ప పనులు ఉన్నాయి. అయితే వాటి కంటే గొప్ప పని – ఒక వ్యక్తిని రక్షణ అనుభవంలోకి నడిపించడం, దేవుని తీర్పు, ఉగ్రత మరియు శిక్ష నుండి తప్పించడం.

"ఆత్మలను రక్షించే కార్యం ముందు ఈ లోక రాజ్యాలు, మణులు మరియు ముత్యాలు ఎందుకూ పనికిరానివి" అని చార్లెస్ స్పర్జన్ అంటాడు.

సువార్తలో దేవుని శక్తి ఉంది. ఇది ఒక వ్యక్తి జీవితాన్ని సంపూర్ణంగా మార్చగలిగే దేవుని సాధనం. దేవుడు మనలను సువార్త విషయంలో యోగ్యులుగా ఎంచుకున్నాడు (1 థెస్స 2:4). సౌవార్తీకరణ పద్ధతులు అనేకమున్నా వ్యక్తిగత సౌవార్తీకరణ (personal evangelism) అనేది చాలా ప్రాముఖ్యమైనది. ఎందుకంటే ఒక విశ్వాసి ఏ సమయంలోనైన, ఏ పరిస్థితులలోనైన మరియు ఎవరితోనైన సువార్తను పంచుకోవచ్చు.

## ఇవాంజలిజం

యేసుక్రీస్తును దేవునిగా మరియు రక్షకునిగా ప్రకటించి ప్రజలను ఆయనకు శిష్యులనుగా చేయుట. అనగా బాధ్యత గల దేవుని సంఘ సభ్యులనుగా చేయుట.

## పర్సనల్ ఇవాంజలిజం

ఒక విశ్వాసి వ్యక్తిగతంగా చొరవ తీసుకొని ఒక వ్యక్తిని క్రీస్తు దగ్గరకు నడిపించడం మరియు అతను/ఆమె ఎదుర్కొనే ప్రతివిధమైన సమస్యకు పరిష్కారం క్రీస్తు దగ్గర ఉందని తెలియజేయడం.

## సువార్త ఎందుకు చెప్పాలి?

1. దేవుని ఆజ్ఞ (మార్కు 16:15)
2. దేవుని కోరిక (మార్కు 9:30)

దు:ఖాన్ని, బాధను దాచుకోవచ్చు కానీ సంతోషాన్ని దాచుకోలేము. సువార్త అనేది శుభవార్త కాబట్టి చెప్పాల్సిందే...!

"చరిత్రలో ఒక బాలుడు తొమ్మిది మంది తన కుటుంబ సభ్యులను క్రీస్తు దగ్గరికి తాను రక్షింపబడిన నాలుగు నెలలలో నడిపించాడు. అందులో తొమ్మిదొవ వ్యక్తి తన తండ్రి గారు" అని అంటాడు ఆస్వాల్డ్ సాండర్స్.

## ఇవాంజలిజం యొక్క ప్రస్తుత పరిస్థితి

ఒకప్పటి క్రైస్తవులు అయ్యో! సువార్త ప్రకటించక

పోతే నాకు శ్రమ అని అంటే ...

ఈనాటి క్రైస్తవులు అయ్యో! సువార్త ప్రకటిస్తే నాకు శ్రమ అని అంటున్నారు.

"ఫిషింగ్ ఆన్ ద అస్ఫల్ట్" (Fishing on the Asphalt) అనే పుస్తకంలో హెచ్.మిల్లర్ వివరించిన విషయం...

"ఒక మోస్తారు సంఘ సభ్యుడు, తన జీవిత కాలంలో సుమారుగా

6000 వర్తమానాలు విని,

8000 ప్రార్థనలు చేసి

20,000 గీతాలు మరలా మరలా పాడి ...

యేసుక్రీస్తుని వ్యక్తిగత రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించుమని ఒక్క వ్యక్తిని కూడా అడగడు".

సువార్త ఎందుకు చేయాలి? అనే ప్రశ్న కన్నా ఒక విశ్వాసిగా నేను ఎందుకు ఈలోకంలో ఉన్నాను? అని ప్రశ్నించుకుంటే బాగుంటుందేమో!

డేవిడ్ బ్రైనార్డ్, "నేను ఎలా, ఎక్కడ జీవిస్తున్నానో, నా జీవితంలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలో ఆలోచించడం లేదు కానీ ఏవిధంగానైన ఆత్మలను రక్షిస్తే చాలు" అని అన్నాడు.

**నా అనుభవం**

నేను డిగ్రీ చదివే రోజులలో (2023-2006) ఒక అన్న పర్సనల్ ఇవాంజలిజం చేయడం ద్వారానే నేను క్రీస్తు దగ్గరకు వచ్చాను. నేను ఇవాంజలిస్టిక్ క్యాంపు అటెండ్ అయ్యి మారుమనస్సు పొందిన మరుసటి రోజు నుంచే పర్సనల్ ఇవాంజలిజం చేయడం మొదలు పెట్టాను. అప్పటికి నాకు పర్సనల్ ఇవాంజలిజం గురించి ఏమి తెలియదు మరియు ఎవరు చెప్పలేదు. కానీ మారుమనస్సు పొందాక నేను అనుభవించిన అనందం, సంతోషం మరియు సమాధానాన్ని బట్టి నేను మౌనంగా ఉండలేక సువార్త చెప్పడం మొదలు పెట్టాను.

మా హాస్టల్లో, కాలేజీలో, మా ఊరిలో మరియు చిన్న పిల్లలకు పాటల ద్వారా ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ సువార్త చెప్తూ వచ్చాను. స్వాభావికంగా నేను చాలా మొహమాటం గల వాడను మరియు భయస్తుడును అయినా, సువార్త చెప్పే విషయంలో దేవుడు నాకు ఎంతో సహాయం చేశాడు.

**వారు యేసుని నమ్మాలంటే, మొదట నిన్ను నమ్మాలి**

నాకు సువార్త చెప్పిన అన్న యొక్క జీవితం మరియు స్వభావాన్ని బట్టి నేను క్రీస్తుని గురించి వినగలిగాను. తర్వాత రెండు సంవత్సరాలకు మారుమనస్సు అనుభవంలోకి రాగలిగాను. కాబట్టి, సువార్త చెప్పే వారి స్వభావం, జీవిత విధానం చాలా ప్రాముఖ్యం.

తీతు 3:2లో వ్రాయబడినట్లు "ప్రతి సత్కార్యం చేయుటకు సిద్ధపడి యుండవలెననియు, మనుష్యులందరియెడల సంపూర్ణమైన సాత్వికమును కనుపరుచుచు, ఎవనిని దూషింపక, జగడమాడనివారును, శాంతులునై యుండవలెననియు, వారికి జ్ఞాపకము చేయుము".

పై వాక్యంలో చెప్పినట్లు నీ యొక్క 'సాత్వికం' అనే గుణం అవిశ్వాసులైన వారికి ఒక మంచి సాక్ష్యంగా ఉంటుంది. వారు విశ్వాసులైన మనలను అన్నీ పరిస్థితులలో మరియు సమయాలలో గమనిస్తూ ఉంటారు. ఒత్తిడి సమయంలో మరియు కష్టమైన పరిస్థితులలో మనం సాత్వికంతో మెలిగినప్పుడు అదే మన చుట్టూ ఉన్న ప్రపంచానికి గొప్ప సాక్ష్యంగా ఉంటుంది.

యేసు శిష్యులమని చెప్పుకునే మనం ఎవరిని దూషించకూడదు, జగడమాడకుండ అందరితోను, శాంతముగాను, సాత్వికముతోను ఉన్నప్పుడు మనం చెప్పేది ఎవరైనా వింటారు. మనతో ఏకిభవించని వారితో కూడా మన సంబంధాన్ని సమాధానంగా కొనసాగించినప్పుడే వారిని మనం గెలుచుకోగలం.

నీ యందు నమ్మకం కలగనంత వరకు ప్రజలు క్రీస్తును గురించి వినరు మరియు నమ్మరు. ప్రజలు బైబిల్ నమ్మదగినదా మరియు నీ దేవుడు నమ్మదగినవాడా? అని అడగరు కానీ "నీవు నమ్మదగినవాడవేనా? యథార్థంగా ఉంటావా? సాత్వికుడివేనా? ప్రేమ, కరుణగల వాడివేనా?" అని చూస్తారు. ఒకవేళ వారు చూసేది నీలో ఉంటే నీవు చెప్పేది వింటారు. కాబట్టి, 1 పేతురు

3:15లో చెప్పినట్లు సాత్వికంతో సమాధానం చెప్పుటకు మనం ఎల్లప్పుడూ సిద్ధపడి ఉండాలి. సాత్వికం అనేది యేసుక్రీస్తుకు ఉన్న గుణం కావున, మనం ఆయన దగ్గరే నేర్చుకోవాలి (మత్తయి 11:28-29) మరియు ఆ గుణంతో అనేకులను ఆయన కోసం గెలవాలి.

**నాకెదురైన ప్రశ్నలలో కొన్ని...**

**1. క్రీస్తు నిజమైన దేవుడైతే నాకెందుకు అలా అర్థం కాలేదు? నీకే ఎందుకు అర్థమయ్యాడు?**

**జవాబు:** ఒక ఉదాహరణతో ఈ ప్రశ్నకు సమాధానాన్ని వివరించవచ్చు. యాభై మంది విద్యార్థులు ఉన్న ఒక తరగతిలో మాష్టారు చెప్పిన పాఠం అందరికి సమానంగా అర్థం కాదు. ఎందుకంటే, అందరు వారి పరి స్థితిని బట్టి అర్థం చేసుకుంటారు. అలాగే, నిజమైన దేవుడు అందరికి సమానంగా అర్థం కాకపోవడానికి కారణం ప్రతి ఒక్కరు ఎదో ఒక చోదక శక్తితో బ్రతుకుతున్నారు.

**2. చనిపోయిన తరువాత ఇంకో లోకం లేక జీవితం గురించి ఎందుకు ఆలోచించాలి? అది ఉందో లేదో? ప్రస్తుతం ఎంజాయ్ చేయాలి.**

**జవాబు:** ప్రతి మనిషి రేపటి గురించి, తరువాత నెల గురించి మరియు రాబోయే సంవత్సరం గురించి ప్రణాళిక కలిగి జీవిస్తాడు కదా? మరి రేపటి దినం ఉందో లేదో ఎలా చెప్పగలం? విశ్వాసం ద్వారానే కదా! అలాగే, మరణం తర్వాత జీవితం గురించి కూడా విశ్వాసం ద్వారానే చెప్పవచ్చు. విశ్వాసానికి ఆధారం కూడా ఉంది. క్రైస్తవ విశ్వాసం హేతుబద్ధమైనదే.

**ఇంకా పలు ప్రశ్నలు ఈవిధంగా ఉన్నాయి.**

3. మీ దేవుని గురించే ఎందుకు ప్రకటిస్తావు? మిగిలిన వాళ్ళు దేవుళ్ళు కారా?

4. క్రీస్తు పాపుల కోసం చనిపోతే, లోకంలో ఇంకా పాపమెందుకు ఉంది?

5. దేవుడు ఈ లోకాన్ని చేసేటప్పుడు మనిషి పాపం చేస్తాడని తెలియదా? తెలిసి ఎందుకు చేశాడు?

6. దేవుడు మనిషికి స్వాతంత్ర్యం ఎందుకిచ్చాడు? తప్పిపోయిన మనిషిని ఏ కండిషన్ లేకుండా అంగీకరించొచ్చు కదా?

**ముగింపు**

సువార్త పరిచర్యలో ముగ్గురు ఇన్వాల్వ్ అవుతారు. చెప్పేవారు, వినేవారు మరియు పరిశుద్ధాత్మ దేవుడు. సువార్త చెప్పేవారు ప్రార్థనా పూర్వకంగా, అవతలి వారి గురించి అవగాహనతో, పరిశుద్ధాత్మ సహాయంతో సువార్త చెప్పాలి. అంతేకాకుండా ప్రేమతో, సాత్వికంతో సువార్త అర్థమయేటట్లు ఇతరులతో పంచుకునప్పుడు వారి జీవితాలలో కూడా దేవుడు తప్పకుండా కార్యం చేస్తాడు.

– బాలాజీ, స్టాఫ్, సైనిక్‌పురి

++++++++

## కాగడా వెలుగు



ఓ విజ్ఞాన యవ్వన యువతార
పరుగెడదాం సత్యాన్ని ప్రకటింప
అడుగేద్దాం ఆయన అడుగులలో
కదిలిద్దాం కళాశాలలను క్రీస్తు బలంతో

నిరాశ చెందకు యేసు నీకుండగా
కలత చెందకు క్రీస్తు నిన్ను కదిలించగా
ఎవరు లేరు నీ తీరు వెయ్యాలి నీవే ముందడుగు
వెలగాలి నీవే రవి తీరు చెయ్యాలి నీవే కవాతు

ప్రయాసపడు పౌలులా ప్రభుపనికై
బాణమై కదులు కార్యసిద్ధుండవై
అడుగుపెట్టి అడుగు విధేయుడవై
కాదనడు క్రీస్తు నీ మధనాన్ని

భారంతో సిద్ధపడు విద్యార్థుల మార్పుకై
మండుతూ వెలగాలి కాగడా జ్వాలవై
కోతెంతో విస్తారం పని వారు బహు కొంచెం
ఏ రోజుకో కాదు ఈ రణం ప్రభుపనికై
పరుగెడదం ఈ క్షణం.

– డి. కొండల్, హయత్‌నగర్



# ఉన్రువుల జీవిత చరిత్ర
## నిస్వార్థ సేవకు నిదర్శనం

1526వ సంవత్సరం వరకు పుట్టుకతో బాప్తీస్మము ఇవ్వడం ఆచరణలో ఉండేది. కొందరు దైవ వాక్య ఆధారంగా వయస్సు వచ్చిన తరువాత బుద్ధి, జ్ఞానములు కలిగి రక్షణ పొందిన పిమ్మట బాప్తీస్మము తీసుకోవాలని భావించారు. పెద్దవారికి మాత్రమే బాప్తీస్మము ఇవ్వడాన్ని ఆమోదించే వారిని అన్నా బాప్టిస్టు అని పిలుస్తారు. మెనో సైమన్ అనే ఒక వ్యక్తి వీరిని ప్రోత్సహించి వెంబడించాడు. కాథలిక్కులు ఇటువంటి వారిని హింసిస్తుండగా వారిలో చాలా మంది రష్యా దేశానికి వలస వెళ్ళారు. అక్కడ వారి ఇష్టానుసారంగా దేవుని ఆరాధించసాగారు. మెనో సైమన్‌ను వెంబడించినవారు మెననైట్లుగా పిలవబడ్డారు. దక్షిణ రష్యాలోని ఉక్రెయిన్ ప్రక్కనే ఉన్న క్రిమియా ప్రాంతంలో మెననైట్లు అభివృద్ధి చెందారు. అబ్రహాం ఫ్రీజర్ అనే ధనవంతుడైన యువకుడు హాంబర్గ్‌లోని వేదాంత కళాశాలలో విద్యనభ్యసించే సమయంలో కాంపెల్ దొరగారు రాసిన ఒక చిన్న వ్యాసానికి ఆకర్షించబడి మిషనరీ పరిచర్యకై ప్రేరేపించబడి 1875వ సంవత్సరంలో సికింద్రాబాద్‌కు వచ్చాడు. ఆ తరువాత ఫ్యూబర్ట్ అనే మిషనరీ వచ్చాడు. క్రీస్తు సిలువ రాయబారులుగా భారతదేశంలో గొప్ప పరిచర్య చేసి వారు ఇక్కడే తనువులు బాసారు.

### హెన్రీ ఉన్రువు

1865వ సంవత్సరం అక్టోబర్ 4వ తేదీన క్రిమియా లోని ఒక దైవజనుని కుటుంబంలో హెన్రీ జన్మించాడు. పది మంది సంతానంలో హెన్రీ ఉన్రువు పెద్దవాడు. వారు ఎంతో పేదరికంలో ఉన్నారు. తండ్రి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. తన తదనంతరం కుటుంబ బాధ్యతను అప్పగించి కన్ను మూశాడు.

## బాల్యం, విద్యాభ్యాసం

హెన్రీ బాల్యం నుండే ఎంతో కష్టపడి పనిచేసేవాడు. వేకువనే లేచి పనులు చేసేవాడు. ఎక్కువ సేపు పడుకోకుండా కర్రలు కట్టేవాడు. దేశ రక్షణకై సైన్యానికి వెళ్ళని వారు అడవులలో పని చేయాలి. శారీరిక శ్రమతో కూడిన పనిని ఆయన చేసేవాడు, తన జీవితంలో 'సత్యమే పలకాలి, కష్టపడి పనిచేయాలి' అనే విషయాలను నేర్చుకున్నాడు. నీతి నిజాయితీతో కూడిన జీవితాన్నే జీవించాలని నిర్ణయించుకున్నాడు. ఒక ఉజ్జీవ కూటంలో రక్షణ పొంది యవ్వన కాలంలోనే బాప్తీస్మము తీసుకున్నాడు. తాను కూడా తండ్రి వలె పూర్తికాల సేవలో ఉంటే బాగుండునని తలంచాడు.

యవ్వనకాలంలో శోధనలను ఎదుర్కొని మరణ పడకకు చేరువయ్యాడు. అప్పుడు తన తప్పు ఒప్పుకొని జీవితకాల పరిచర్యకై దేవునికి సమర్పించుకున్నాడు. తరువాత హాంబర్గ్‌లోని వేదాంత కళాశాలలో విద్యను అభ్యసించాడు. అక్కడ అతని చిన్నాన్న బోధకునిగా ఉండేవాడు. జర్మనీ, రష్యన్, ఇంగ్లీషు భాషలు నేర్చుకున్నాడు. జ్ఞానం లేకుండా సేవ చేయలేమని ఆయన తలంచాడు.

## వివాహం, మిషనరీగా ప్రయాణం

జర్మనీలో అన్నా అనే నర్సింగ్ విద్యార్థినితో పరిచయమయ్యింది. తమ వివాహం తరువాత మిషనరీ పరిచర్యకు వెళ్ళాలని నిశ్చయించుకున్నారు. అక్కడి బాప్టిస్ట్ సంఘం వీరిని మిషనరీలుగా పంపడానికి ఆమోదించారు. వారు మొదటిగా ఆఫ్రికా దేశానికి వెళ్ళాలని తలంచారు. ఆ సమయంలో అబ్రహాం ఫ్రీజర్ మరియు ఫ్యూబర్ట్ అనే మిషనరీలు నల్గొండలోని సూర్యాపేట ప్రాంతంలో పనిచేస్తున్నారు. వారి ఉత్తరాల ద్వారా నిజాం రాష్ట్రంలోని మహమ్మదీయ ప్రాంతంలో పరిచర్య చాలా అవసరమని గుర్తించి వారు అక్కడకు వెళ్లడానికి నిశ్చయించుకున్నారు. వారికి జన్మించిన పాపను (అనా) తీసుకొని భారతదేశానికి బయలుదేరారు. వారు రష్యా నుండి ఆఫ్ఘనిస్తాన్ మరియు హిందూ కుష్ పర్వతాల మార్గంలో భారతదేశానికి నడుచుకుంటూ రావడానికి దాదాపు మూడు సంవత్సరాలు పట్టింది. క్రిమియా లోని బాప్టిస్ట్ సంఘం వారి ఖర్చులను భరించడానికి ఆమోదించారు.

## పరిచర్యలో ప్రారంభ దినాలు

ఉన్రుహ్ మంచి విద్యావంతుడు. నల్గొండ వచ్చిన తరువాత మున్షీల సహకారంతో తెలుగుభాషను నేర్చుకున్నాడు. ఎండ అధికంగా ఉండే సమయంలో ఊటి వెళ్ళాడు. ఏడు నెలలలోనే తెలుగులో అనర్గళంగా మాట్లాడటం నేర్చుకున్నాడు. అబ్రహాం ఫ్రీజర్‌తో కలిసి సువార్త ప్రకటన నిమిత్తం గ్రామాలకు వెళ్ళేవాడు. కొన్ని వారాల పాటు డేరాలు వేసుకొని గ్రామాలలో ఉండేవారు. మొదటిలో తాను సువార్తను బోధించడానికి కష్టపడినప్పటికీ తరువాత నెమ్మదిగా నేర్చుకున్నాడు 'తెలుగు సంగీతం లాగా మాధుర్యంగా ఉంటుంది' అనేవాడు హెన్రీ ఉన్రుహ్.

హెన్రీ క్రైస్తవ జీవితంలో నేర్చుకున్న పాఠాలు– క్రైస్తవ్యం అనేది ఎప్పుడు దుఖంతో కన్నీరు కార్చేది కాదుకాని అన్ని సమయాలలో ఆనందించేది. ఇది నిజాయతీగా జీవించడానికి. వారి ఇంటి ప్రక్కనే ఒక చెట్టు ఉండేది. తన పిల్లలు ఆ పండ్లు తీసుకుంటే – ఈ చెట్టు ఫలములు మనవి కావు అని వారిచే యజమానికి క్షమాపణలు చెప్పించాడు. మన ప్రయోజనం కొరకు ఎప్పుడూ అడ్డదారులు త్రొక్కరాదు.అబద్దాలు మాట్లాడడం సహించేవాడు కాదు. బోర్డింగ్‌లోని పిల్లలు అబద్దాలు మాట్లాడినప్పుడు వారి నోటిని సబ్బుతో కడిగించేది అన్నా.

## జనగామ ప్రాంతంలో మిషనరీ స్థావరము ఏర్పాటు

అక్టోబర్ 26, 1899 లో ఉన్రుహ్ నల్గొండకు చేరుకున్నాడు. నల్గొండ నుండి సూర్యాపేటకు తరువాత భువనగిరి అనే ప్రాంతానికి పంపారు. అక్కడ వీరు నివసించిన గృహం నేటికీ ఉన్నది. అది మహమ్మదీయులకు చెందినది.

అక్కడి వారు మిషనరీలను వ్యతిరేకించారు. ఆంధ్రలో బ్రిటిషు పాలన ఉన్న కారణంగా మిషనరీలు బాగా సులువుగా వెళ్ళేవారు. తెలంగాణలో నిజాం పాలనలో అంత సులభంగా

అనుమతి లభించలేదు. చివరకు జనగామలో రైల్వే స్టేషన్ లైన్ ఏర్పాటు చేసే సందర్భంలో కొందరు క్రైస్తవులు ఉండడంతో 1901లో ఒక సంఘాన్ని స్థాపించారు. విశ్వాసపు పునాది లేని క్రైస్తవులుగా వీరు ఉన్నారు. ఎక్కువ మంది ఆంగ్లో ఇండియన్లు, వాక్య విరుద్ధంగా జీవించేవారు. స్థానిక ప్రజలు వారిని అసహ్యించుకున్నారు. ఉన్రుపు సంఘ సభ్యులను పిలిచి వారికి సరియైన పద్ధతులను బోధించాడు. ఎక్కువ మందిని సంఘమునుండి బహిష్కరించాడు. దక్కను బైబిల్ సెమినరీ నుండి గండి పెద్ద తిరుమలయ్య అనే వ్యక్తిని పాదిరిగా నియమించారు. ఆంధ్రా నుండి ఎనిమిది మంది సేవకులను పిలిపించారు.

## సంఘ పరిచర్య విస్తరణ

ఉన్రుపు ముగ్గురు నూతన క్రైస్తవ సంఘ సభ్యులకు బాప్తీస్మము ఇచ్చి సంఘాన్ని స్థాపించాడు. 3 లక్షల మంది జనాభా గల జనగామలో ఎనిమిది సంఘాలను స్థాపించాడు. ఎల్లామల, తరిగొప్పుల, షారాజు పేట మొదలగునవి.

1903 సంవత్సరంలో కుటుంబంతో కలిసి ముసాఫిర్ (బండ్లలో సువార్త ప్రకటించడానికి) వెళ్ళాడు. పగటిపూట ఉన్నత వంశీయులకు బోధించేవాడు.

సాయంకాలమున వీధి దీపాల సహాయంతో నిమ్నజాతుల వారికి ప్రకటించేవాడు. పగటి సమయంలో వారు తమ పనులకు వెళ్ళేవారు. సేవకులు కాలినడకన వెళ్ళేవారు. ఇసుక తిన్నెల మీద అన్నం వండుకొని భోజనం చేసేవారు. వారికి బైబిల్ తరగతులకు నిర్వహించేవారు. నల్గొండలో అబ్రహాం ఫ్రీజర్ ఉండేవారు. అక్కడ ఆసుపత్రి ఉండేది. అబ్రహాం ఫ్రీజర్‌నకు సంతానం కల ౧గలేదు. అక్కడి ప్రజలు ఆయన నుండి ఆశీర్వాదం తీసుకోవడానికి నిరాకరించేవారు. ఆయన ఒక పిల్లవాడిని దత్తత తీసుకున్నారు. ఆయన లేని సమయంలో ఉన్రుపు దాదాపు 5 సంవత్సరాలు నల్గొండలో పరిచర్య చేశారు.

## ఆసుపత్రి మరియు వ్యవసాయం

అన్నా నర్సుగా తర్ఫీదు పొందింది కనుక ఒక వైద్యశాలను నిర్వహించారు. అక్కడినుండి అనేకులు చదువుకొని వేర్వేరు ప్రాంతాలకు వెళ్ళి స్థిరపడ్డారు. వారి సహాయం ద్వారా బోర్డింగ్ పాఠశాలను నిర్వహించారు. తాను కొన్న 35 ఎకరాల పొలంలో వ్యవసాయం చేసేవాడు. రష్యా నుండి యంత్రాలను తెప్పించేవాడు. ఇక్కడి భూస్వాములు ఆయన వద్ద నుండి వ్యవసాయ మెళుకువలు తెలుసుకునేవారు.

ఎన్నో ఆశయాలతో పనిచేస్తున్న సమయంలో విరామానికి 1908 వ సంవత్సరంలో (Forlo) వెళ్లారు. రష్యాలో పుట్టిన వారి పెద్దపాప ఇక్కడికి వచ్చిన తరువాత మరణించిది. వారు సెలవులో ఉండగా పెద్ద కుమారుడు జన్మించాడు. వారికి మొత్తం నలుగురు కుమారులు మరియు ఇద్దరు కుమార్తెలు కలిగారు. రష్యాలో ఉన్నప్పుడు అక్కడివారిని ఇండియా దేశంలో పరిచర్య నిమిత్తం ప్రోత్సహించాడు. అనేకులు రక్షించబడి అనేక రీతులుగా భారతదేశానికి సహాయం చేయడానికి పురికొల్పబడ్డారు. వారు తిరిగి వచ్చిన తరువాత వారి పిల్లలను విద్యాభ్యాసము నిమిత్తము నల్గొండకు పంపించారు. ఇక్కడ జన్మించిన జాన్ అనే కుమారుడు మాత్రము వారిదగ్గరనే ఉన్నాడు.

## మహిమ ప్రవేశం

ఎడిన్ బరో ప్రాంతంలో మిషనరీ కాన్ఫరెన్స్‌కు అటెండ్ అయి వచ్చిన తరువాత ద్విగుణీకృత



ఉత్సాహంతో పరిచర్య ప్రారంభించాడు హెన్రీ. కానీ కొద్ది దినాలకే టైఫాయిడ్ వ్యాధిచే పీడింపబడి జ్వరంతో మరణించాడు.

"నేను పైకెత్తబడినప్పుడు నేను మహిమ పర్చబడుదును" (When I lifted up I will be glorified) అని చివరగా పలికాడు. ఆయన దేహాన్ని బంగ్లా పైనుండి మంచంతో క్రిందకు తెచ్చారు. ఆసమయంలో ఫ్రీజర్, ఫ్యూబర్ట్ మిషనరీలు వచ్చి సమాధి తవ్వి ఆయనను భూస్థాపితం చేశారు. అన్నా మిషన్ స్టేషన్ వద్దనే ఉన్నది. ఆమె 7 నెలల గర్భవతి. ఆమె ఎంతో ధైర్యంగా ఎదుర్కొంది.

1914 మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో వారి మొదటి ఇద్దరి కుమారులు మరణించారు. అన్నా ఎంతో దుర్భర పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది. అన్నాను సేవలో ప్రోత్సాహించడానికి మరో ముగ్గురు సహోదరులు మిషనరీలుగా వచ్చారు. వారిలో హెన్రీ సహోదరుడు కొర్నెలియస్ కూడా ఉన్నాడు. మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా కొర్నెలియస్ తన అన్న ఉన్రుపు విడిచి పెట్టిన కుటుంబాన్ని కెనడా దేశం పంపించడానికి ఏర్పాటు చేశాడు. ఆ సమయంలో అన్నా ఎంతో మనోవ్యాధితో ఉన్నది. వారి దగ్గర ఉన్న రొట్టెముక్కలను కొద్ది కొద్దిగా తింటూ ప్రాణాలను నిలుపుకొని వారు కెనడా చేరారు.

## ప్రభువు పరిచర్యలో ఉన్రుపు సంతానం

వారి మనుమడు డానియల్ ఉన్రుపు భారత దేశానికి వచ్చాడు. ఆయన ఇండోనేషియాలో మిషనరీగా ఉంటూ మరణించాడు. జాన్ ఉన్రుపు ఆయన సతీమణి కూడా భారతదేశాన్ని సందర్శించారు. వారి కుమార్తెలు మేరీ, ఎలిజబెత్‌లు నర్సులుగా వైద్య పరిచర్యలో కొనసాగారు. వీరిని ఏ మిషనరీ సంస్థ కూడా పట్టించుకోలేదు. ఊటీలో జన్మించిన కుమారుడు రైల్వేలో పనిచేసేవాడు. అతడు చనిపోయే సమయంలో తన దగ్గర ఉన్న సొమ్మును ఇండియా దేశములో తాను చదువుకున్న పాఠశాలకు మరియు మిషనరీ సంస్థకు విరాళంగా ఇచ్చాడు.

## ముగింపు

ఉన్రుపు కుటుంబం ఎంతో నిస్వార్థంగా చేసిన పరిచర్యను, వారు వదిలిపెట్టిన వారసత్వాన్ని మనం జ్ఞాపకముంచుకోవాలి. వారి సేవా ఫలమే మనమంతా. ఆకలి దప్పులతో, తనకేమీ మిగుల్చుకోకుండా, తన కుమార్తెను ఇక్కడే పాతిపెట్టినప్పటికి వెను తిరగకుండా సేవను కొనసాగించిన హెన్రీ ఉన్రుపు జీవితం మనందరికీ ఆదర్శం కావాలి. దాదాపు 110 సంవత్సరాల తరువాత ఆయన సంస్మరణార్థం మనం కూడా ఆయన అడుగుజాడల్లో పయనిద్దాం. క్రీస్తు కొరకు నిస్వార్థ సేవను కొనసాగిద్దాం.

**This information is writtern on his gravestone**

**The Very Rev. Heinrich Unruh**

12th Oct 1868-23rd Oct 1912

Rev Unruh accepted the Lord at the age of 17.

He married Anna at the age of 25,

They served the Lord for an year in Russia.

God called them to go to Hyderabad in India. They traveled from Russia to Hyderabad on foot. It took them three years as they walked through Afghanistan, Pakistan, Rajasthan, Gujarat, and Madhya Pradesh to reach Hyderabad.

He was the pioneer who started the Evangelistic service in Jangaon in 1901. Unruh family made many sacrifices and rendered immeasurable service to Janagon and the nearby towns. Unruh was a great missionary who faithfully spread the light and love of Jesus in this region.

Unruh died of typhoid, the grave next to him is his third daughter.

Unruh kept his faith and finished his race. May his life and ministry inspire us to shine the light of Jesus to our generation. All glory to God and Peace to his children.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

–రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్



ప్రత్యేకం

# తిరుగుబాటు నుండి విముక్తి

నేటి నవయుగ సమాజంలో, విద్యార్థులు వారి ఇష్టాఇష్టాలతో జీవిస్తూ, సోషల్ మీడియాలో నిమగ్నమైనారు కొందరైతే, చదువులో నిమగ్నమైనా వారి సొంత సామర్థ్యంపై ఆధారపడి విజయం పొందనప్పుడు లేదా లక్ష్యాలను సాధించలేక పోయినప్పుడు ఆత్మహత్యలు చేసుకొని తనువు చాలించే విద్యార్థులు ఇంకొందరు. తల్లిదండ్రుల ఆశయాలను, వారి గోల్స్‌ను ప్రక్కకు పెట్టి తిరుగుబాటు కూడిన జీవితాలు జీవిస్తూ, ఇంట్లో, సమాజంలో అన్యాయం, అవమానం, అపహాస్యం లేదా అగౌరవం ఎదుర్కొంటున్నారు.

### 1. తిరుగుబాటుకు కారణం

సామెతలు 29:18లో చెప్పబడినట్లుగా, దేవోక్తి లేనియెడల జనులు కట్టులేక తిరుగుతున్నట్లుగా, సమాజంలో ప్రబలంగా ఉన్న ఆచారాలు, మూఢనమ్మకాలు, పీర్ ప్రెజర్, సోషల్ మీడియాకు, ప్రభావితమైన నేటి విద్యార్థులు దేవునిపై తిరుగుబాటు చేయడం సహజం.

ఈ తిరుగుబాటు దేవుని ప్రేమను తిరస్కరించి స్వార్థపూరిత ఆలోచనల కారణంగా ఆయనతో సంబంధాన్ని కోల్పోయిన మొదటి మానవుడైన ఆదాము చర్యలకు అద్దం పడుతుంది.

### 2. తిరుగుబాటు నుండి విముక్తి

అయితే కడపటి ఆదాము అయిన యేసుక్రీస్తు మానవుడిగా భూమిపైకి వచ్చి ప్రజలందరి పాపాలకు ప్రాయశ్చిత్తం చేయడానికి సిలువపై మరణించాడు. ఈ చర్య మానవులు విమోచనం పొందడానికి మరియు దేవునితో సంబంధాన్ని కలిగి ఉండడానికి అర్హతను కలిగించింది.

ఆయన త్యాగాన్ని గుర్తించి, ఆయనను విశ్వసించడం మరియు తన పాపమును ఒప్పుకొని విడిచిపెట్టుట ద్వారా విద్యార్థులు దేవునితో సంబంధం కలిగి తిరుగుబాటు నుండి విముక్తిని పొందగలరు.

చాలా మంది విద్యార్థులు తమ సొంత నిర్ణయాలు, ఆలోచనల కారణంగా దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినప్పటికీ, దేవుని వాక్యం చేత సంధించబడినప్పుడు వారి పాపపు స్థితిని గుర్తించి ఒప్పుకొని విడిచిపెట్టినప్పుడు విముక్తి చెంది ఆత్మీయంగా దినదినం ఎదుగుతూ, క్రీస్తుతో అనుదినం మంచి సంబంధం కలిగి వారి నిజ జీవితంలో ప్రతి సమస్యకు క్రీస్తే జవాబుగా చూపిస్తూ విద్యార్థులుగా, గ్రాడ్యుయేట్లుగా ఎంతో మంది విద్యార్థులు స్థిరపడినారు.

ఉదాహరణకు, అపొ.కార్య 8:3లో సౌలయితే ఇంటింట జొచ్చి, పురుషులను, స్త్రీలను ఈడ్చుకొని పోయి చెరసాలలో వేయించి సంఘమును పాడుచేయుచుండెను. సమాజంలో ఎంతో అలజడి సృష్టించాడు. కానీ దేవుని వెలుగు ఆకాశం నుండి అతనిపై ప్రకాశించిన తర్వాత

సౌలు పౌలుగా మారడం చూస్తాము (అపొ. కార్య 9:3). క్రీస్తు అడుగుజాడలలో నడిచి, ఈ ప్రపంచానికి ఒక మాదిరికరమైన జీవితాన్ని జీవించి చూపించాడు.

పౌలులాగే, ఈనాటి తరంలో ఎంతో మంది విద్యార్థులు వారి సొంత ఆలోచన విధానం, సమాజ ప్రభావం, మీడియా ప్రభావం వల్ల దేవునికి, సమాజానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తూ జీవిస్తున్నారు. వారు దేవుని వాక్యం చేత సంధించబడినప్పుడు, ఆయన ప్రేమను అనుభవించవచ్చు మరియు ఆయన కోసం జీవించడానికి నిర్ణయించుకోవచ్చు.

అంతేకాకుండా, దేవుని వైపు తిరగడం ద్వారా వివిధ సవాళ్లు, పాపాలతో పోరాడుతున్నా, మూఢనమ్మకాలు, ఆత్మహత్య ఆలోచనలు మరియు ఇతర హానికరమైన ప్రవర్తనల నుండి విడుదల, విముక్తిని పొందవచ్చు.

## 3. విద్యార్థులు తిరుగుబాటును అధిగమించడంలో విశ్వాస విద్యార్థుల పాత్ర

విద్యార్థులు దేవునిపై తిరుగుబాటు చేస్తూ జీవిస్తున్నప్పుడు, తోటి విశ్వాస విద్యార్థులుగా ఈ క్రింది అంశాలను, వారికి అర్థమయ్యేట్టు చేయడం వల్ల వారు తిరుగుబాటును అధిగమించుటకు సహాయం చేయవచ్చు.

**★ దేవుని గురించి సరైన దృక్పథాన్ని కలిగించాలి**

విద్యార్థులు దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్నప్పుడు, దేవుని ఆజ్ఞలు న్యాయమైనవి, నిరంకుశమైనవి కావని చెప్పాలి. నహూము 1:2,3లో, దేవుడు రోషముగలవాడై, ఆయన దోషులను నిర్దోషులుగా ఎంచడు అనే సత్యాన్ని మరియు ఆయన దోషమును అతిక్రమమును పరిహరించువాడని వివరించినప్పుడు తిరుగుబాటు స్వభావములో నుండి రావడానికి పురికొల్పబడతారు (సంఖ్యా 14:18).

**★ తప్పుడు నమ్మకాలను సమీక్షించుకోవడానికి ఉపదేశించాలి**

విద్యార్థులకు దేవుని గురించి, విశ్వాస విద్యార్థుల గురించి, ఇతర వ్యక్తులను గూర్చి తప్పుగా భావించినప్పుడు, వారు దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తిరుగుబాటు చేసే వారి నమ్మకాలను సత్యంతో సరిపోల్చడం ద్వారా తిరుగుబాటును జయిస్తారు. “అయ్యో, ఉపదేశము నేనెట్లు త్రోసివేసితిని? నా హృదయము గద్దింపునెట్లు తృణీకరించెను?” (సామె 5:12).

**★ పాపం గురించి పశ్చాత్తపడమని చెప్పాలి**

తిరుగుబాటు చేసే విద్యార్థులు దేవుని వాక్యం విన్నప్పుడు వారి హృదయంలో నొచ్చుకోవడం లేక పశ్చాత్తాపపడడం, పాపాన్ని ఒప్పుకోవడం, దాని నుంచి వైదొలగడం తిరుగుబాటును జయించడంలో కీలకం.

దేవుని వాక్యము వారి హృదయాలను గుచ్చుతున్నప్పుడు, విద్యార్థులు పాపము నుండి పారిపోయి, వారి జీవితాలకు వెలుగును తీసుకువచ్చే దేవుని వాక్యాన్ని స్వీకరించగలుగుతారు. “యెహోవా ఏర్పరచిన ధర్మం నిర్మలమైనది అది కన్నులకు వెలుగు నిచ్చును” (కీర్తన 19:8). ఆ వెలుగులో జీవించడానికి ఇష్టపడినప్పుడు తిరుగుబాటును అధిగమిస్తారు.

**★ ప్రతి సమస్యకు క్రీస్తే జవాబని తమ నడతలలో చూపించాలి**

విశ్వాస విద్యార్థులు క్రీస్తును పోలి ఆయన మార్గాలను అనుసరిస్తూ ఇతర విద్యార్థులు, వ్యక్తులతో మాదిరికరమైన జీవితాలను కలిగి ఉంటూ సమాజంలో, కళాశాలలో, ఇంటిలో, హాస్టల్స్‌లో, మనిషి ఎదుర్కొను ప్రతి సమస్యకు క్రీస్తే జవాబని ఋజువు పరుస్తూ, తమ జీవితంలో యేసుతో వ్యక్తిగత సంబంధం, సహవాసం కలిగి, “నీతి ప్రవర్తనగలవారై మేల్కొని పాపము చేయకుడి” (1 కొరింథీ 15:34) అనే వాక్యానుసారంగా జీవిస్తూ ఆయన చిత్తాన్ని చేయుట వలన తోటివారు కూడా తమ జీవితాలను మార్చుకోవడానికి ఇష్టపడతారు.

## 4. తిరుగుబాటు నుండి విముక్తి పొందుట వల్ల వ్యక్తిగత వృద్ధికి దారి తీస్తుంది

‘‘దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనపరచు సువార్త ప్రకాశము

వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను" (2 కొరింథీ 4:4).

గ్రుడ్డితనంలో, తిరుగుబాటులో జీవిస్తున్న విద్యార్థులు యోహాను 3:16 ప్రకారం విముక్తిని, నిత్యజీవాన్ని పొందేలా యేసు మనకు కృపను ఇచ్చాడు. ఆయనను విశ్వసించడం ద్వారా, జీవితంలో వ్యక్తిగత అభివృద్ధిని అనుభవించవచ్చు. ఎంతో మంది విద్యార్థులు. లేమిలో నుండి కలిమి, అవిధేయత నుండి విధేయత, అజ్ఞానం నుండి విజ్ఞానం పొంది ఈ లోకంలో జీవిస్తూ ఎంతో మంది విశ్వాసులకు, వ్యక్తులకు మాదిరికరమైన జీవితాలను జీవిస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెంది సమాజాన్ని, సంఘాన్ని ప్రభావితం చేయగలుగుతున్నారు.

**ముగింపు**

కావున నేటి తరంలో చాలా మంది విద్యార్థులు దేవుని ప్రేమను ఎరగక తిరుగుబాటు స్వభావంతో వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతూ, అశువులు భాస్తున్నారు. ఈ తరుణంలో నీవు, నేను అట్టి విద్యార్థుల గురించి భారంగా ప్రార్థించి, వాక్యం ద్వారా సంధింపజేసి తిరుగుబాటు నుండి విముక్తులుగా చేయుటకు ఆయన సహాయాన్ని కోరుదాం. జీవితాలను మంచిగా మార్చి శక్తివంతమైనవిగా తీర్చిదిద్దే దేవుని పనిలో కడదాక శ్రమిద్దాం. పరిశుద్ధాత్ముని కృప మనకు తోడుగా ఉండును గాక! ఆమెన్!!

**– ఆర్. వినయ్, ప్రభుత్వ టీచర్, కామారెడ్డి**
(వీరు వెస్ట్ తెలంగాణ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఉంటున్నారు.)

* * * * * *

ENGLISH

# Reflexive and Interrogative Pronouns

## Reflexive Pronouns

The words **myself, yourself, himself, herself, itself, ourselves, yourselves and themselves are called reflexive pronouns.**

They refer to the person or animal that is the subject of the verb.

I made this cake **myself**.

Be careful with the knife. **You**'ll cut **yourself**.

**Michael** is looking at **himself** in the mirror.

**Susan** has hurt **herself**.

Our **cat** washes **itself** after each meal.

**We** organized the party all by **ourselves**.

Come in, **children**, and find **yourselves** a seat.

**Baby birds** are too young to look after **themselves**.

Here is a table to remind you about reflexive pronouns.

| | **Singular** | **Plural** |
|---|---|---|
| First person | (I,me) myself | (we,us) ourselve |
| Second person | (you) yourself | (you) yourselves |
| Third person | (he, him) himself | (they, them) themselves |
| | (she, her) herself | (they, them) themselves |
| | (it) itself | (they, them) themselves |

## Interrogative Pronouns

The words **who**, **whom**, **whose**, **what** and **which** are called interrogative pronouns.
These pronouns are used to ask questions.

**Who**
**Who** is he talking to?
**Who** are those people?

**Whom**
**Whom** are you playing with?
**Whom** is he talking to?

**Which**
**Which** of these bags is yours?
**Which** do you prefer?

**Whose**
**Whose** is this umbrella?
**Whose** are these gloves?

**What**
**What** is your dog's name?
**What** are you talking about?
**What** is the time?

**Who** can be used as the **object** of a verb as well as the **subject**.
**Whom** is used only as the **object**. For example, you can say:
**Who** are you playing with?
or
**Whom** are you playing with?

కథానిక



# ఐ యామ్ కాల్డ్ టు సర్వ్

నేను చాలా హడావిడిగా చాలా తనమునకలై నా ఆఫీసు పనుల్లో ఉండిపోయాను. పనులైతే చాలా వున్నాయి. ఏది ముందు ముగించాలో తెలియని పరిస్థితి. ఖాళీగా వుండకుండ బిజీగా ఉండటము నాకు ఇష్టం. కానీ మరీ ఇంత బిజీగానా? ఇంట్లో చేయాల్సిన పనులు కూడా మరిచిపోయాను. కానీ ఇంట్లో వాళ్ళు నన్ను అర్థం చేసుకొని నన్ను డిస్టర్బ్ చేయడం లేదు. నా ఆత్మీయ జీవితం అయితే సన్నగిల్లుతూ ఉంది. టైం దొరికినపుడు కాస్త బైబిలు చదువుకుందాం అన్న మనసున్నా బైబిలు తెరవగానే ముఖ్యమైన ఆఫీసు పనులే గుర్తొస్తున్నాయి. చదవకపోతే దేవుడు ఫీల వుతాడేమో అన్నట్లుగా మొక్కుబడిగా సాగుతూ వుంచి నా క్వయిట్ టైం. దేనికి న్యాయం చేయలేక పోతున్నాననే భావన నా మనసును తొలచి వేస్తూ వుంటుంది.

ఆఫీసులోకి అడుగుపెట్టగానే, డోర్ దగ్గరనే కూర్చున్న ఆఫీసు బాయ్ నన్ను చూసీ చూడకుండా న్యూస్ పేపర్ చదువుతూ ఉంటే నామనస్సు చివుక్కు మంది. నన్ను కాస్త గమనించి గుడ్ మార్నింగ్ చెప్తే బాగుంటుంది కదా! అనుకుంటూ, గుడ్ మార్నింగ్ రవీ! అన్నాను. స్సాస్సారీ సార్ చూడలేదు గుడ్ మార్నింగ్ సార్ అన్నాడు. అప్పటి వరకు నా మనసు ఊరుకోలేదు.

ఎలాగోలా పని ముగించు ఇంటికొచ్చి, కుర్చీలో కూలబడితే, వెళ్ళరా వెళ్ళి ఫ్రెష్ అప్ అవ్వు. లోకములో నువ్వొకడవే కష్టపడుతూ వున్నట్టు. నీపోకడ ఏమి బాగా లేదబ్బాయ్. ఎప్పుడూ సీరియస్‌గా ఉంటావు. నిన్ను మాట్లాడించాలంటే భయంగా ఉంది. జీతం ఎక్కువగా వస్తుంది అని మార్చావు. వాళ్ళు ఎంత జీతం ఇస్తారో అంత పనీ చేయించుకుంటారు. అన్ని బ్యాలన్స్ చేయలేక సతమవుతూ ఉన్నావ్. నువ్వు మరీ ఇంత కష్టపడుతూ, పని చేయడం మాకైతే ఇష్టం లేదబ్బాయి. వెనకా ముందు ఆలోచన లేకుండా, ప్రార్థన లేకుండా ఉన్న మంచి జాబ్ వదిలేసి, ఈ జాబ్‌లో చేరావు. అంత డబ్బులు ఇచ్చేవాళ్ళు, ముక్కు పిండి మరీ పని చేయించుకుంటారు. ధనం సంపాదించడానికి ప్రయాసపడకు అని బైబిలు చెప్తూవుంది అంటూ పెద్ద మెసేజ్ ఇచ్చి వంటింట్లోకి వెళ్ళి పోయింది అమ్మ.

అమ్మ వెళ్లి పోయిందే గానీ ఆమె చెప్పిన మాటలు అక్షరాల నిజం. ఆమె నా పట్ల ఉన్న ప్రేమను అలా వ్యక్తం చేసింది. నాకు కుర్చీలో నుండి లేవాల నిపించ లేదు. అలా కూర్చుండి పోయాను. నేను చేసిన పొరపాట్లు, తొందరపాటుతనం నాకెన్నో కష్టాలు తెచ్చిపెట్టాయి. అన్నిటి పైనా అసహనం, కోపం. సమాజంలో హోదా కోరుకున్నాను. దానికోసం విలువైనవి కోల్పోతున్నానేమో?

పిలుపుకు తగ్గట్టు నడుచుకోవడం లేదనే విషయం స్పష్టమవుతూవుంది. “లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమము అనుకూలమును,

సంపూర్ణమై యున్న దేవుని చిత్తమేదో తెలిసికొనుట ద్వారా మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరం పొందుడి" (రోమా 12:2). ఆ వాక్యం హఠాత్తుగా గుర్తొచ్చింది. మనస్సు చివుక్కుమంది. నేను దేనికోసం పిలువబడ్డాను. ఏం చేస్తున్నాను.

"ఐ కాల్డ్ టు సర్వీస్" నేను చేసే సర్వీస్ కేవలం నాకే లాభంగా ఉండటం కాదు కుటుంబానికి, సమాజానికి మేలు కలిగేలా ఉండాలి. దేవునికి మహిమకరంగా ఉండాలి. నా మనసు కూడా ప్రశాంతంగా ఉండాలనిపించింది. ఏంటబ్బాయి నువ్వు ఇంకా లేవలేదా? ఆ కుర్చీలో నుండి అంటూ గొనుక్కుంటూ వెళ్ళిపోయింది అమ్మ. చిన్నగా నవ్వుకున్న నేను.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

* * * * * *

సాక్ష్యం

# లెక్చరర్‌గా నా ప్రయాణం



నా పేరు వినోదా నాగిరెడ్డి. సంగారెడ్డి ఇజియఫ్ గ్రాడ్యుయేట్. నేను నిజామాబాద్ ఇయు విద్యార్థిని. రక్షించబడి ఆధ్యాత్మికంగా బలపడింది అక్కడే. నా భర్త నాగిరెడ్డి ఉద్యోగరీత్యా, మేము మహబూబ్‌నగర్ లోని కొడంగల్, గద్వాల్, షాద్‌నగర్, రాజమండ్రిలోని కోరుకొండ, మెదక్‌లోని గజ్వేల్, తూప్రాన్ ప్రాంతంలో ఉన్నాము. ఎక్కడికి వెళ్లినా, దేవుడిచ్చిన భారాన్ని బట్టి పరిచర్యలో చురుగ్గా పాల్గొనేందుకు దేవుడు కృప చూపాడు.

## ఉద్యోగం

ప్రస్తుతం నేను సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో హిస్టరీ లెక్చరర్‌గా పనిచేస్తున్నాను.

నేను 2007-09 మధ్య పీజీ (హిస్టరీ) చేస్తూ గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యాను. గ్రూప్ IVలో మంచి మార్కులు వచ్చాయి కానీ ఉద్యోగం రావాలంటే కొంత డబ్బు ఇవ్వాల్సిన పరిస్థితుల్లో, ఇవ్వకపోవడాన్ని బట్టి ఆ ఉద్యోగాన్ని నేను కోల్పోయాను.

2009లో గ్రూప్-2 నాన్-గెజిటెడ్ పోస్టుకు ఎంపికైనప్పటికీ తుది జాబితా విడుదల చేయకుండా ఆ పోస్టులను వేరేవాళ్ళకు ఇచ్చారు. అప్పటికే నేను జూనియర్ కాలేజిలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. 2010లో వివాహమైన తరువాత ఆ ఉద్యోగాన్ని వదిలి మరలా గ్రూప్స్‌కు నేను ప్రిపేర్ అయ్యాను. కానీ నోటిఫికేషన్ ఆలస్యం అవుతుందన్న కారణంగా 2014 సెప్టెంబర్ 19న సంగారెడ్డి జిల్లా, జోగిపేటలో కాంట్రాక్ట్ బేస్డ్ డిగ్రీ లెక్చరర్‌గా జాయిన్ అయ్యాను.

## సవాళ్లు

జాబ్ చేసేచోట కాంట్రాక్ట్ వాళ్ళని చిన్నచూపు చూసే సంస్కృతి, ఎక్కడ గుర్తింపు లేని పరిస్థితిలో దేవుని వైపు చూస్తూ నా కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవటానికి దేవుని కృపను బట్టి నా వంతు సహకారం అందించాను.

నేను ఎక్కడ పనిచేసిన అక్కడున్న స్టూడెంట్స్‌కి కాంపిటేటివ్ ఎగ్జామ్‌కు గైడెన్స్ ఇచ్చేదాన్ని. నా

స్టూడెంట్స్‌లో కొందరు పోలీస్ కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయ్యారు. ఇప్పుడు రాయబోయే డీఎస్సీ ఎగ్జామ్‌కి కూడా దాదాపు ఏడుగురు టెట్‌లో క్వాలిఫై అయ్యారు. కొందరు ప్రైవేటు జాబ్స్‌లో, ఆర్మీలో పనిచేస్తున్నారు.

### నిరుత్సాహం వెంటాడిన

ఈ మధ్య జూన్ 2, 2014 నాటికి అపాయింట్ అయిన కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ అందరిని, డిగ్రీ లెక్చరర్స్‌లో సెట్/నెట్/పీహెచ్‌డి వున్న వాళ్లందర్నీ రెగ్యులరైజ్ చేశారు. కానీ 2009లో జాయినయ్యి జూనియర్ లెక్చరర్‌గా కొనసాగినా లేదా మూడు నెలల ముందు డిగ్రీ కాలేజీలో జాయినయ్యి ఉన్నా నా జాబ్ రెగ్యులర్ అయ్యేది.

2019లో గురుకుల డిఎల్ ఎగ్జామ్‌లో 12వ ర్యాంకు వచ్చింది. ఓపెన్ కేటగిరిలోనే ఉద్యోగం వచ్చేది కానీ సెట్ సర్టిఫికెట్ రావడానికి 20 రోజులు ఆలస్యం కావడంతో ఆ ఉద్యోగం కూడా కోల్పోయాను. చివరి అంచుల్లో ఉద్యోగాలు కోల్పోవడం చాలాసార్లు నిరుత్సాహంగా అనిపించింది.

దాదాపు ఒక పది సంవత్సరాలుగా పర్మినెంటు ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాను. ఒక పక్క డిగ్రీ లెక్చరర్స్ గ్రూపులు (క్వాలిఫైడ్స్ /నాన్ క్వాలిఫైయర్స్/2014 బ్యాచ్)గా విడిపోవడంతో, అప్పటివరకు బాగా కలిసివున్న తోటి ఉద్యోగులు నేను క్వాలిఫైడ్ అని, 2014 బ్యాచ్ అని నన్ను దూరం పెట్టేవారు. మరోవక్క 14 సంవత్సరాల వివాహ జీవితంలో పిల్లలు లేరని బాధ నన్ను గుచ్చుతూనే ఉంది. వ్యక్తిగతంగా ఇంకొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నా, నేను నా విశ్వాసాన్ని కోల్పోలేదు.

ఆ సమస్యల నుండి అసలు నేను బయటపడలేననే పరిస్థితుల్లో ప్రార్థించినప్పుడు చనిపోయిన విధవరాలి కుమారుడిని ఏవిధంగా ఐతే దేవుడు బ్రతికించి, ఇక ఆశే లేని ఆ విధవరాలి జీవితంలో ఎలా అద్భుతం చేశాడో, అలా నా పరిస్థితిని మార్చగలనని దేవుడు నాతో మాట్లాడారు (లూకా 7:13).

### దేవుని స్తుతించాలని నేర్చుకున్నాను

గాస్పెల్ ప్రోగ్రామ్స్‌లో ఎప్పుడూ, నిజస్నేహితుడు యేసు మాత్రమే అని చెప్పేదాన్ని. ఇప్పుడు, నేను ఆ భావనను సంపూర్ణంగా అనుభవించాను. కాబట్టి, నేనున్న పరిస్థితుల్లో నిరాశపడిపోకుండా ఆయనకు ప్రార్థిస్తూ, ఎదురయ్యే ప్రతి సవాలును, ప్రతి భయాన్ని, బాధను దేవుని సాయంతో జయించాను. ఒకవైపు ఎగ్జామ్‌కి ప్రిపేరవుతూ, డ్యూటీ చేస్తూనే, ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డి కూడా డిసెంబర్ 2023లో సబ్మిట్ చేయడానికి దేవుడు కృప చూపించాడు.

ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్నప్పుడు అనేక సందర్భాలలో దేవుడు నాతో మాట్లాడుతూ నన్ను చాలా ఆదరించి, నాలో ఉత్సాహాన్ని నింపాడు. ఆ సందర్భంలో కీర్తన 69 ద్వారా నాతో దేవుడు మాట్లాడాడు. 20వ వచనంలో చెప్పబడినట్లు, నా హృదయం బద్దలయ్యేంత బాధ నాకు కలిగినప్పటికీ, 34వ వచనం చదివినప్పుడు నేను ఆయనను స్తుతించాలని నేర్చుకున్నాను. కీర్తన 71:20 వచనంలో, "కఠిన బాధలను కలిగించినా, మరల బతికిస్తాను" అనేమాట నన్ను ఎంతో ఆదరించింది.

### విజయం మరియు కృతజ్ఞత

గురుకుల ఇంటర్వ్యూకి సిద్ధమవుతున్నప్పుడు కొంత భయపడినా, ఆదికాండం 33వ అధ్యాయంలో యాకోబు భయపడినంతటి ప్రమాదాన్ని తన అన్న నుండి కలుగలేదు గనుక నేను భయపడాల్సిన అవసరం లేదని, యాకోబు విషయంలో దేవుడు ఏరీతిగా తన వాగ్దానాన్ని నెరవేర్చాడో నా జీవితంలో కూడా నెరవేరుస్తాడని పూర్తి విశ్వాసంతో, భయపడకుండా ఇంటర్వ్యూకి వెళ్ళాను.

దేవుడి కృపను బట్టి గురుకుల డిగ్రీ లెక్చరర్‌గా ఎంపికయ్యి, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్నాను. నా ప్రతి అడుగులో నాకు తోడుగా ఉన్న దేవునికి స్తుతులు. అలాగే, నాకు అన్ని విధాలుగా సపోర్ట్ చేసిన నా భర్తకు, కుటుంబ సభ్యులకు, గ్రాడ్యుయేట్స్‌కి నా కృతజ్ఞతలు. దేవుడు మహిమపరచబడును గాక! ఆమెన్!!



# Bible Study Topic: FAITH OR FEAR? (Mark 4:35-41)

Mark 4:35–41 tells the story of Jesus calming the storm while he and his disciples were on a boat crossing the Sea of Galilee.

In this passage, we see the disciples panicking as a great storm rises up and threatens to sink their boat. Despite their fear and doubt, Jesus remains calm and rebukes the wind and the waves, demonstrating his authority over nature itself. This reminds us of Jesus' divine power and his ability to bring peace and calm in the midst of chaos and turmoil.

By reflecting on the disciples' reactions, we can learn valuable lessons about trust, faith, and the importance of turning to Jesus in times of fear. We can ask ourselves whether we, like the disciples, truly believe in Jesus' power and authority in our own lives. This passage challenges us to examine our own faith and to remember that no matter how fierce the storms may be in our lives, Jesus is always there to bring peace and calm if we trust in him.

## Observation

1. What was Jesus doing when there was a storm? And what was the disciples' response toward Him at that time? (35-38)

2. When Jesus rebuked the storm, what was the disciples' response? (39-41)

## Interpretation



1. How was the disciples' condition amid the storm? Can you describe it?

2.Why did Jesus sleep even in the midst of the storm? And what did he want to teach them?

3. What's the meaning of the word "perishing" (38v)? Your explanation?

4. If you were in that boat, what would you have done? How could you save your life either by depending on yourself, people, or God?

5. Jesus is God because he has authority over nature and rebuked the storm. What do you say? If you don't agree with the statement, why?

## Application

1. If your life has been struck by the great storm and is perishing, will you ask Jesus to save you?

2. Are you suffering from unseen enemies like depression, loneliness, guilt, separation, and pain?

**- K. Raj Kumar**
**Staff, Kompally**

SPECIAL

# Journey of Faith and Mission



I am Joseph Payam (Bhadraiah). I was born into a Koya tribe family in Bhadrachalam, Telangana. We are five in the family (father, mother, and three siblings), and I am the eldest son. At the age of 12, I started attending a Sunday school service run by IEM. Later, I accepted Jesus Christ as my personal Saviour during a youth camp when I was in 12th grade where I studied Mathematics, Economics, and Commerce. My life was changed as God spoke to me through the verses, "What? know ye not that your body is the temple of the Holy Ghost which is in you, which ye have of God, and ye are not your own? For ye are bought with a price: therefore, glorify God in your body, and in your spirit, which are God's." (1 Cor. 6:19–20). After my salvation experience, my mother came to know the Lord, and my father too, but he didn't accept Christ as his personal saviour because of village restrictions and traditions of the Koya tribe.

From that day of my salvation, I got the mission burden and was filled with the mission mind. One day I shared with my pastor regarding the mission burden, and he advised that he and I should pray and ask God if, by God's will, I could go to Bible College after finishing my intermediate. But God worked in my life so marvelously that He showed me a dream; in that dream, I was attending a college among the unbelievers. Then I decided to go for higher studies at UG (under graduation) and started to apply for UG admission. I was admitted to UG at the Government Degree College, Khammam.

## Mission Call

During my first year of under graduation, I was introduced to and attached to Khammam EU through my friend, who also invited me to a camp. At the camp, in the final sharing, I shared my burden for Christ. From there on, the staff and graduates of Khammam EGF played a key role in understanding God's will in my life and encouraged me to do Quiet Time (QT) to know the will of God. The quiet time was and is the breath of life, and it played a vital role in my life because of the importance of knowing and doing the will of God.

During my second year of college, I confirmed God's will through the quiet time portion, specifically through Matt 4:18–22, "And he saith unto them, Follow me, and I will make you fishers of men" (Matt 4:19). I informed the staff and graduates regarding my call to be a missionary, and they encour-

aged me to reconfirm God's call and His will through quiet time. The mission call was reconfirmed through quiet time through Luke 5:1–11: "And so was also James, and John, the sons of Zebedee, which were partners with Simon. And Jesus said unto Simon, Fear not; from henceforth thou shalt catch men" (Lk 5:10). I was enjoying God's leading and presence through quiet time. I thanked God for the support and encouragement from Khammam EU and EGF. Subsequently, I visited Uttarakhand for a student voluntary program (SVP). I decided to go as a missionary student to Uttarakhand.

## Challenges as a Missionary Student

After the completion of under graduation, I went to Uttarakhand to pursue postgraduation. But I had a question about where to join because every college and university needs a missionary. God had done marvelous work again in my academic career to know His will, and God opened the door at H.N.B. Garhwal University (a central university). God helped me to crack the PG entrance exam and got admission to the university, and God helped me to overcome the challenges in the university as well as in the cultural adjustments.

There, I faced many challenges. A few of those are language, culture and weather and so on. Because I studied in Telugu medium up to UG and my mother tongue is Koya dialect, speaking Hindi or English was a big task for me to manage three languages at a time. If I speak Telugu language that would be in Koya dialect, so some Telugu speakers find it difficult to understand even now. But God helped me overcome the communication barriers both linguistic and psychological, so I could successfully complete M.A. English.

Another challenge I encountered was with the cultural differences. when I entered my classroom in the college I saw the boys and the girls sitting together and there were no separate seating arrangements based on gender. Even outside the classroom, both the boys and the girls liberally move together which was a cultural norm. It took a lot of time for me to absorb this cultural shock. On the other hand, adjusting to the food in Uttarakhand was also a challenge for me. I found it very difficult to adjust to having rotis, but I used to have them whenever I didn't have any choice.

I could see God's protection and guidance in winter situations. I saw God's care and love in this area. I was not prepared for the first winter because I couldn't expect that the winter at Srinagar (Uttarakhand) would be different from the entire north India, but I could experience God's care for His chosen people.

## Turning challenges into advantages

God guided and led me to overcome the challenges and turn them into advantages in my life.

Languages Hindi and English were the challenges at first, but later God changed them into advantages for the student ministry. God gave me the wisdom and knowledge to improve

my communication skills to invite students to the gospel programmes and to do personal evangelism through the spoken English classes in my room.

When I loved Uttarakhand culture, then Uttarakhand people also treated me like their own; even my slang was different from their slang. I used to visit friends, families and their villages. It was a chance to show God through my life.

## God's amazing work

After finishing my post-graduation, I was eagerly waiting for the time to do full-time ministry as a staff. So, I joined as a graduate helper for six months, based at Srinagar Garhwal, to know God's will. I did pray for three months to know God's will for full-time ministry, but God didn't speak to me even a single day through quiet time. Meanwhile, one day, staff visited me and asked me about my prayer life and God's will for full-time ministry. I told him God didn't speak to me even a single day about full-time ministry, then he questioned and suggested, why don't you pray for PhD? I started praying for PhD, and God revealed His will through my quiet time portion. Revelation 3:8, " I know thy works: behold, I have set before thee an open door, and no man can shut it: for thou hast a little strength, and hast kept my word, and hast not denied my name."

I realized that God is opening the door for PhD and I didn't understand what "no man can shut it" meant until I faced that situation. Then I started preparation for the PhD. entrance exam in June 2012, passed the entrance exam, and appeared for the interview in October 2012.

I waited almost for six months for the results of the PhD. interview. Finally, one day I went to the examination department to find out why the English department's results were delayed when other departments' results had come out and started Pre-PhD. course work. Then I did understand from Rev 3:8 that "no man can shut it" that the interview selection committee selected me for the PhD. and sent a list to the examination section, but the Dean of the School of Arts and Languages sent another list without my name on the selected list. So, that fight was between my God and the authorities. I have experienced God's promises in this way many times in my life. Finally, God's promise, "Rev 3:8: I have set before thee an open door, and no man can shut it," was fulfilled. I was admitted to the PhD programme in May 2013 and was awarded it in June 2017.

## Teaching across India

After completing my PhD I worked as a guest faculty member (tentmaker) at various universities across different states. From 2017 to 2019, I was at H. N. B. Garhwal University in Srinagar, Uttarakhand, followed by Mahatma Gandhi Hindi Antarrahastriya Viswavidhyalaya in Wardha, Maharashtra, from 2019 to 2020. I then moved to G.B. Pant University of Agriculture and Technology in Pantnagar, Uttarakhand, for the academic year 2020–21. After that, I spent three months at Govt. Degree

College in Palvancha, Telangana, and six months at Karnataka State Rural Development and Panchayat Raj University in Gadag, Karnataka.

### A Change of Plans

Before getting an appointment at Delhi University (DU), I thought that God would give me one more opportunity to serve as a tent maker at H.N.B. Garhwal University because I was on the top of the shortlist for an assistant professor, but everything went differently. I got to know after the results came out that it was not God's will for me to be appointed at H.N.B. Garhwal University in Uttarakhand, and time had come for me to leave Uttarakhand.

### A new beginning at Delhi University

Finally, God's amazing work was seen again in my life after a long time, for me but not for God, when I was selected for a permanent position of assistant professor at Dyal Singh Evening College, Delhi University, in 2023, because it was neither my knowledge or wisdom to enter DU nor my power to fight against worldly powers. Even my colleagues were amazed about my appointment in DU. Many of my colleagues asked me directly, do you have connections with the BJP in DU, and are you a student of DU? Did you work as a guest faculty member or ad hoc? My answer was simple: I neither studied nor taught at DU. But, I do believe in a living and just God, Jesus Christ.

Indeed, it is impossible to count God's amazing works His blessings in my life, as every single minute is a blessing of God's love, grace, and kindness. All glory to be God only.

* * * * * *

FOCUS DISTRICT

# NARAYANPET

### General Information

**Student population:** 20000 (Approx.)

**No. of colleges**

Junior colleges: 20,

Degree colleges: 9,

B.Ed colleges: 1,

Polytechnic colleges: 1,

Engineering colleges: 1,

Medical colleges: 1,

Other colleges: 5

**EU Students:** Boys: 6, Girls: 18,

**EGF Families:** 2,



**Single Men:** 3,

**Single Women:** 5

### A brief introduction to Narayanpet

Narayanpet district of Telangana is renowned for its exquisite and unique cotton handloom, silk sa-

rees, and pure gold, which are widely popular. There is a historic legacy behind the handloom industry in Narayanpet.

Historically, "Narayanapeta" has been in the Palamoor region since the 6th century B.C. Later, Nandas, Mouryas, Sathavahanas, Ikshwakas, Vishnukundinas, Badami Chalukyas, Kanduri Chodas, Kakatiyas, Yadavas of Devagiri, Cheruku kings, Vavilala kings, Munusuri Dyanasty, Bahamani Sultans, Vijayanagara Kings, Recharla Padmanayakas, Kutubshahis, Mughals, and Nizam of Hyderabad ruled this area as part of their kingdom; this region was known as the land of the Cholas.

Mahbub Ali Khan Asaf Jah VI, the Nizam of Hyderabad (1869–1911 AD), changed the name of "Narayanapeta" to NARAYANPET on December 4, 1890. Narayanapeta has been the headquarters of the district since 1883 AD.

## Culture and heritage

Dance, music, cuisine, and art and craft form the culture of Narayanpet. Lambadi, bonalu, kolattam, and burrakatha are some of the popular dance forms here. Most of the populace in the destination includes Hindus and Muslims.

Other than these, the tribes follow their own religion and worship nature.

## Challenges

1. Narayanpet students don't have PG colleges and universities.
2. There are no proper faculty or courses.
3. Parents do not have awareness of education.
4. There is still caste discriminati
5. Poor economic background.

## Praising Points


1. For the fruitful ministry in Narayanpet.
2. Student ministry in Narayanpet was started on April 22, 2020, in the COVID period.
3. The ministry started in five mandals. Atmakur, Amarachintha, Marikal, Makthal, Maddur, and Narayanpet.
4. For continuing Bible studies and EGFs in Amarachintha and Narayanpet.
5. Students and graduates involved in prayer walks at Atmakur, Marikal Makthal, Narayanpet Maganoor, Utkoor, and Maddur.

## Prayer Points

1. For fruitful and meaningful Bible studies.
2. For graduates active involvement in ministry.
3. For single graduates to get jobs and their marriages.
4. For the start of ministry at Narayanpet Medical College, an engineering and polytechnic college in Kosgi.
5. For the DSC preparation of graduates.
6. For various challenges in the Narayanpet ministry.

**- Sethu, DIstrict Incharge**

# జూలై '24 పజిల్ - దానియేలు గ్రంథము (3-4 అధ్యాయాలు)



**అడ్డం**

1. రాజు తన పడకమీద పరుండియుండగా తన మనస్సున పుట్టిన తలంపులు తనను ఏమి చేసెను అని చెప్పాడు?
6. నెబుకద్నెజరు దానియేలు యందు ఎటువంటి ఆత్మయున్నది అని చెప్పాడు?
9. రాజు తన పడకమీద పరుండియుండగా తనకు ఏమి కలిగెను
10. రాజగు నెబుకద్నెజరు ఆయన ఆధిపత్యము ఎలాగు నిలుచుచున్నది అని చెప్పాడు?
13. రాజు శాసనము నియమించి షద్రకు, మేషాకు, అబేద్నెగోయనువారి దేవుని దూషించు వాని యిల్లు ఎప్పుడును ఎలాగు వుండును అని చెప్పాడు?
14. నెబుకద్నెజరు అత్యాగ్రహము నొంది వారి విషయములో ఆయన ముఖము ఎట్లు ఆయెను?
15. రాజునకు కలిగిన ఆ స్వప్నభావము తెలియజేయుటకై బబులోనులోని ఎవరిని తన యెదుటికి పిలువ నంపవలెనని రాజు ఆజ్ఞ ఇచ్చెను?
16. రాజగు నెబుకద్నెజరు తయారు చేయించిన బంగారు ప్రతిమ యొక్క ఎత్తు ఎంత?
17. రాజు తన సైన్యములో నుండు ఎటువంటి వారిని పిలువనంపించి షద్రకును, మేషాకును, అబేద్నెగోను బంధించి వేడిమిగలిగి మండుచున్న ఆ గుండములో వేయుడని ఆజ్ఞ ఇచ్చాడు?
18. రాజు మరల మానవబుద్ధిగలవాడై తన కండ్లు ఆకాశము తట్టు ఎత్తి, చిరంజీవియు సర్వోన్నతుడునగు దేవుని ఎట్లు ఘనపరచి స్తుతించెను?

**నిలువు**

1. బంగారు ప్రతిమకు సాగిలపడి నమస్కరింపని సమయమందు ఎవరు రాజు వద్ద యూదులపైని కొండెములు చెప్పారు?
2. రాజగు నెబుకద్నెజరు ఆయన సూచకక్రియలు ఎటువంటివి అని చెప్పాడు?
3. ఒకవేళ రాజు వేటిని మానితే తనకున్న క్షేమము ఇక మీదటివలే మరల వచ్చునని దానియేలు ద్వారా ప్రత్యుత్తరము పొందాడు?
4. ఆకాశమునుండి యొక శబ్దము వచ్చి రాజు ఎలాగు గడ్డి మేసెదవు అని చెప్పెను?
5. నెబుకద్నెజరు అత్యాగ్రహమునొంది గుండము ఎప్పటికన్న ఏడంతలు ఎన్నింథలు వేడిమిగా చేయుమని యాజ్ఞ ఇచ్చెను?
7. నెబుకద్నెజరు అత్యాగ్రహమునొంది గుండము ఎప్పటికన్న ఏడంతలు ఎన్నింథలు వేడిమిగా చేయుమని యాజ్ఞ ఇచ్చెను?
8. భూనివాసులందరు ఆయన దృష్టికి ఎటువంటి వారు?
11. రాజు షద్రకు, మేషాకు, అబేద్నెగోయను వీరి దేవుడు పూజార్హుడుబీ ఆయన తన దూతనంపి తన్నాశ్రయించిన దాసులను ఏమి చేశాడు అని చెప్పాడు?
12. రాజు షద్రకు, మేషాకు, అబేద్నగో అను ముగ్గురు యూదులను బబులోను దేశములోని ఎటువంటి కార్యములు విచారించుటకు నియమించెను?
16. రాజాజ్ఞ తీవ్రమైనందునను గుండము మిక్కిలి వేడిమిగలదైనందునను షద్రకు, మేషాకు, అబేద్నెగోలను విసిరివేసిన ఆ మనుష్యులు ఎలాగు కాల్చబడి చనిపోయారు?

**– కె.కిరణ్ కుమార్,**
**స్టాఫ్, మహబూబ్‌నగర్**

## జూన్ '24 పజిల్ - దానియేలు గ్రంథము (1-2 అధ్యాయాలు)

| అడ్డం | నిలువు |
|---|---|
| 3. సంహరింపవలెనని | 1. కాలహరణము |
| 5. పదియంతలు | 2. దానియేలు |
| 6. మనోవ్యాకులము | 4. పెంటకుప్పగా |
| 8. విచారణకర్తలనుగా | 5. పది దినములు |
| 9. అప్పెనజు | 7. పరలోకమందున్నాడు |
| 10. నెబుకద్నెజరు | |

**విజేతలు:**

**1.జ్యోతి గంగారం, కొంపల్లి, 2.పి.రాణి జగదీష్, మిర్యాలగూడ, 3.శ్రీలత బాలాజీ, స్టాఫ్, సైనిక్‌పురి, 4.మహేశ్వరి, స్టడీ సెంటర్**

# He Maketh No Mistake

My Father's way may twist and turn,
My heart may throb and ache,
But in my soul I'm glad to know,
He maketh no mistake.

My cherished plans may go astray,
My hopes may fade away,
But still I'll trust my Lord to lead,
For He doth know the way.

Tho' night be dark and it may seem
That day will never break,
I'll pin my faith, my all, in Him,
He maketh no mistake.

There's so much now I cannot see,
My eyesight far too dim,
But come what may,
I'll simply trust and leave it all to Him.

For by and by the mist will lift,
And plain it all He'll make,
Through all the way, tho' dark to me,
He made not one mistake.

—A. M. Overton

UESI PUBLICATIONS Since 1988

**UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH**

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation Only)